
నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 61 • పేజీలు : 8 • శనివారం 30 నవంబరు 2024 • వెల : రూ. 5.00 | Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati



# పార్టీలో క్రమశిక్షణ అవసరం

◆ సీడబ్ల్యూసీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

- ◆ ఐక్యతే మన ఆయుధం..
- ◆ ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి
- ◆ పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- ◆ పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది..
- ◆ మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ◆ ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతుంది
- ◆ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
- ◆ ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
- ◆ పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు
- ◆ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,నవంబరు 29 :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే

మిగతా 7లో

# స్మగ్లింగ్ కేంద్రంగా కాకినాడ పోర్టు

- ◆ తరలిపోతున్న రేషన్ బియ్యంపై డిప్యూటీ సీఎం పవన్ పరిశీలన
- ◆ సంబంధిత అధికారులపై డిప్యూటీ సీఎం పవన్ ఆగ్రహం..
- ◆ కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం
- ◆ అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదు
- ◆ డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు..



**కాకినాడ,నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** కాకినాడ పోర్ట్ ఆఫీసర్ కె ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్ విష్ణు, సివిల్ సప్లై డీఎస్ఓ ఎంవి ప్రసాద్పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్న ఏం చేస్తున్నారంటూ

మిగతా 7లో

# మసీదు సర్వేకు సుప్రీం బ్రేక్



**న్యూఢిల్లీ,నవంబరు 29 :** ఉత్తర్ ప్రదేశ్‌లో తాజాగా ఐదుగురు మృతికి కారణమైన సంభాల్‌లోని జామా మసీదు సర్వేకు సుప్రీంకోర్టు ఇవాళ బ్రేక్ వేసింది. జామా మసీదుకు చెందిన షాహీ ఈద్గా కమిటీ హైకోర్టును ఆశ్రయించే వరకు మసీదు సర్వే కేసు విచారణను నిలిపేస్తూ అత్యు న్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఉత్తరప్రదేశ్‌లోని సంభా ల్‌లో ఉన్న ట్రయల్ కోర్టును

మిగతా 7లో

# అసంతృప్తిలో షిండే వర్గం?

**మహాయుతి నేతల సమావేశం రద్దు**

**షిండేకు ఉపముఖ్యమంత్రిపై అసంతృప్తి**



**ముంబై,నవంబరు 29 :** మహారాష్ట్ర సీఎం ప్రకటనే తరువాయి అనుకుంటున్న సమయంలో.. ఒక్కసారిగా మహాయుతి నేతల కీలక స మావేశం రద్దవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే అమావాస్య కారణంగానే

మిగతా 7లో

# యూపీలో దారుణం..

**నర్సుపై సామూహిక అత్యాచారం**



**జలౌన్,నవంబరు 29 :** ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులు ఓ నర్సుపై సామూహిక అత్యాచా రానికి పాల్పడ్డారు.. మరో మరో నలుగురు ఆమెను పట్టుకుని బంధించారు. అనంతరం ఆమెపై కర్రతో దాడి చేశారని, ఆపై ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో కారం పొడి పోసి,

మిగతా 7లో

# తాడిపత్రి-జమ్మలమడుగు ఫ్లైయాష్ వివాదం



- సీఎం వద్దకు చేరిన ఆర్టీపీపీ ఫ్లైయాష్ వివాదం
- ఈ వివాదంపై ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు

**అమరావతి,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** ఆర్టీపీపీ (రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు) ఫ్లైయాష్ వివాదం సచివాలయానికి చేరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారా యణరెడ్డి, భూపేష్రెడ్డి సచివాలయానికి వచ్చి

మిగతా 7లో

# ప్రజల్లోకి వెళ్లనున్న వైఎస్ జగన్



- సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు
- పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం

**అమరావతి,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం

మిగతా 7లో

# అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

- జనవరి నుంచి రాజధానిలో పనులు మొదలు..
- గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నాం



**అమరావతి,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. రాజధానిలో ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు వైద్యకళాశాల కోసం 20 ఎకరాల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. గత

మిగతా 7లో



# జగన్ తీరు మారాలి

- ◆ జగన్ నిజాన్ని ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు..
- ◆ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** జగన్ అదానీ విద్యుత్ కుంభకోణం కేసులో మొగుడ్ని కొట్టి మొగసాలకెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్

మిగతా 7లో

# లోకేష్ సరికొత్త నిర్ణయం

- ◆ డిసెంబర్ 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశం
- ◆ రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ◆ విద్యావ్యవస్థకు అతి పెద్ద పండుగగా ఈ కార్యక్రమం



**అమరావతి,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికే షన్స్, ఆర్టీజీ, మానవవనరుల శాఖా మంత్రి నారా

మిగతా 7లో

# అప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దు



- ◆ భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై ఎపి హైకోర్టులో విచారణ..
- ◆ మూడో వ్యక్తి కంప్లెయింట్ చేస్తే కేసు పెడతారా?
- ◆ తదుపరి విచారణను డిసెంబరు 6వ తేదీకి వాయిదా

**అమరావతి,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** ఏపీ హైకోర్టులో సజ్జల భార్గవ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం నాడు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన తరఫున సీనియర్ న్యాయవాది పొన్న వోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇది అసలు విచారణ

మిగతా 7లో



# జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలి

- ◆ గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఎపికి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు..?
- ◆ రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు?
- ◆ పలు అంశాలపై ప్రశ్నలు గుప్పించిన వైఎస్ షర్మిల

7లో

# తీవ్ర వాయుగుండంగా ఫెంగల్ తుఫాను



- ◆ గంటకు 9 కి.మీ వేగంతో కదులుతున్న వాయుగుండం
- ◆ కారైకాల్-మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం
- ◆ నేడు, రేపు దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు
- ◆ తీరం వెంబడి 45-65 కి.మీ వేగంతో ఈదురుగాలులు

**అమరావతి,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమంగా తుపానుగా రూపాంతరం చెందుతోంది. దీనికి ఫెంగల్‌గా ఇప్పటికే నామకరణం చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతం అయి ఉన్న ఈ వాయుగుండం మరికొద్ది

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# సామ్యవాదం సంభవించేనా ?

“గాంధి పుట్టిన దేశమా ఇది... నెహ్రు కోరిన సంఘమా ఇది...” అని మొదలుపెట్టి, సామ్యవాదం, రామరాజ్యం సంభవించే కాలమా? అంటూ ఎప్పుడో అరవై ఏళ్ళ క్రితమే ఆరుద్ర అనే కవి ప్రశ్నించాడు. “కులమత భేదాలు భాషా ద్వేషాలు చెలరేగె నేడు.. ప్రతి మనిషి మరియొకరిని దోచుకొనేవాడే.. తన స్వార్ధం తన సౌఖ్యం చూచుకొనేవాడే... అంటూ మరో మహాకవి శ్రీశ్రీ ఆవేదన, ఆవేశం రంగరించి పాటగా రగిలించాడు.ఆరుద్ర ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నలుగానే మిగిలి ఉన్నాయి,శ్రీ శ్రీ రగిలించిన అగ్ని ఇంకా రగులుతూనే ఉంది. అరవై ఏళ్ళ క్రితమే సమాజంలో ఈ దావాలనాలు పుట్టాయి.అవి గిట్టే రోజులు ఎప్పుడో?? రాజ్యాంగం అందరికీ అర్ధమవ్వాలి, ప్రజాస్వామ్యం అందరూ అనుభవించాలి,చట్ట సభల్లో సభ్యులు హుందాగా ప్రవర్తించాలి, మూడు స్థంభాలు మూలమై నిలిచి దేశ గౌరవాన్ని నిలపాలి, సమాజంలోని ప్రజలందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు సొంత మవ్వాలి.నేరచరితులు చట్ట సభల మెట్లు తొక్కకూడదు, అనే మాటలు ఈ మధ్య తరచూ వింటున్నాం.రాజ్యంగ దినోత్సవం సందర్భంగా,సభాపతుల వందేళ్ల పండుగ సందర్భంగా కూడా ఆ మధ్య మళ్ళీ విన్నాం.ఇప్పుడు రజతోత్సవం జరుపుకుంటున్నాం.ఈ ఏడాది పాటు వేడుకలు అంటున్నారు,రాజ్యాంగం గురించి విస్తృతంగా మాట్లాడుతున్నారు. ఇవన్నీ వినటానికి బాగానే ఉంటాయి.ఆచరణ సాధ్యమా అన్నది ప్రధానమైన ప్రశ్న.కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు పెడుతూ నడుపుతున్న చట్ట సభల్లో ప్రతి క్షణమూ సద్వినియోగమై, ప్రతిమాట విలువైనదై సాగే కాలం మనం చూడగలమా అనే ఆవేదనలో విజ్ఞులు తలలు పట్టుకొని రోదిస్తున్నారు. సచ్చరితులను రాజకీయల్లో చూడాలనే కోరిక ప్రజలందరికీ నిజంగా ఉంటే, అది ఓటు రూపంలో ప్రతి ధ్వనిస్తే, అప్పుడు సాధ్యమవుతుంది. అది సాధ్యమా అన్నదే ప్రశ్న. శాసన-కార్యనిర్వాహక-న్యాయ వ్యవస్థలే మూడు స్థంభాలు. మీడియాను నాలుగో స్థంభంగా అభివర్ణిస్తున్నా, అధికారికమైన హోదా మీడియాకు ఇప్పటి వరకూ లేదు.ఈ నాలుగు వ్యవస్థల మధ్య సమన్వయం, సరసమైన వాతావరణం, సహకారం సరిగ్గాలేవనే విమర్శలు ఈ మధ్య దేశ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. రాజ్యాంగ హక్కులు సమగ్రంగా, సంపూర్ణంగా అందరూ అనుభవించిననాడే, ఆ స్ఫూర్తి, ఆ దీప్తి నిలబడుతుంది. సదస్సులు, సంబరాల వల్ల ఒరిగేది ఏమీ లేదు. పడికట్టు పదాలతో కాలం వెళ్లబుచ్చుకోవడం తప్ప ఏ ప్రయోజనం నెరవేరదు. సామాన్యుడికి రాజ్యాంగం తెలియడం వల్ల ఏ ఉపయోగం లేదు. అది అందిననాడే అసలు ప్రయోజనం నెరవేరుతుంది.భారత సంవిధానం సర్వోత్కృష్టమైంది.ఇది చట్టంగా రూపం ఏర్పరచుకుంది.భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరపాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది.శాసన, కార్య నిర్వాహక, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఏ విధంగా ఉండాలో రాజ్యాంగం నిర్దేశించింది. రాజ్యాంగ రచన చాలా పెద్దది. ఎన్నో అధికరణలు, షెడ్యూల్స్ ఇందులో ఉన్నాయి. అనేక హక్కులు అందులో పొందుపరచారు. ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉండాలి. అని మొదట్లోనే రాశారు. ఆచరణలో ఇది ఎక్కడుంది? అసమానతలు అలాగే కొనసాగుతున్నాయి. అవసరమైనప్పుడు రాజ్యాంగాన్ని సవరించుకునే వెసులుబాటు ఉంది. అనేక సవరణలు జరిగాయి.ఇంకా జరగాలి అని కూడా అంటున్నారు. సవరణల ద్వారా సాధించిన ఫలితాలపై సమగ్రమైన సమీక్ష జరగాల్సిఉంది. భారత రాజ్యంగ నిర్మాణంలో బ్రిటన్, అమెరికా, ఐర్లాండ్, రష్యా, కెనడా, జర్మనీ రాజ్యాంగాల నుండి కూడా కొన్ని గ్రహించాం. అంబేద్కర్ మహనీయుడు మొదలు ఎందరో మాననీయులు రాజ్యంగ నిర్మాణానికి సర్వ శక్తులు, యుక్తులు ధారపోశారు. గాంధీ నుండి మోదీ వరకూ “రామ రాజ్య” స్థాపన జరగాలని నినదిస్తున్నారు. శ్రీరాముడు పాలించిన కాలం, అప్పటి యుగధర్మం వేరు. అంతెందుకు, స్వరాజ్య సాధన కోసం పోరాడిన నాయకులు, తదనంతరం రాజ్యాంగబద్ధంగా భాగస్వామ్యులైన పాలకులు నేడు దివిటీ పట్టి వెతికినా కానరారు. దేశాన్ని సుభిక్షంగా నిలబెడుతూ, శాంతియుతంగా పాలించడమే నేటి రామరాజ్యమైతే, అది సాధించడానికి చాలా కసరత్తులు, త్యాగాలు, ప్రయోగాలు చెయ్యాలి. ఆ సాహసం మన ఏలినవారికి ఉంటే? అది సాధ్యమే. మునుముందుగా, నాలుగు మూల స్థంభాల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పాలి. చట్ట సభల తీరు మార్చాలి. చట్ట సభలకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో తీరు మారాలి. న్యాయమూర్తుల నియామకంలోనూ పారదర్శకత సాధించాలి. మీడియాలో స్వయం సంస్కరణ, క్రమశిక్షణ సాధిస్తే, నియంత్రణ చెయ్యాల్సిన అవసరమే రాదు. “నో యువర్ కాన్స్టిట్యూషన్” (కె వై సి )తో పాటు, నో యువర్ కాండిడేట్ (కె వై సి) /లీడర్ కూడా ముఖ్యం. ఇవన్నీ, నిజంగా సాధించ గలిగితే, సామ్యవాదం, రామరాజ్యం సహజంగానే సంభవిస్తాయి.

# పాపికొండలు విహారయాత్ర



పాపికొండలు, తూర్పు కనుమలలోని దట్టమైన అడవులతో కూడిన ఒక పర్వత శ్రేణి. ఇవి ఆంధ్రప్రదేశ్ లో పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నడుమ ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం నగరానికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలోను, పాపికొండల వద్ద గోదావరి చాలా తక్కువ వెడల్పులో రెండు కొండల మధ్య ప్రవహిస్తూ, ఆ వాతావరణానికి మరింత రమణీయతను తెచ్చి పెడుతుంది. రాజమహేంద్రవరం నుండి ఇక్కడికి చేసే లాంచీ ప్రయాణం పర్యటకులకు మరచిపోలేని అనుభవం.పాపికొండల వెనుక భాగానికి పశ్చిమ గోదావరి జిల్లాలో కొయ్యలగూడెం, కన్నాపురం, పోలవరం, శింగన్నపల్లి, వాడపల్లి, ఛీడూరు మీదుగా కొరుటూరుకు ఘాట్ రోడ్డు మార్గం కూడా ఉంది.పాపికొండల విహార యాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలోని పట్టిసం ద్వీపం నుండి మొదవుతుంది. అక్కడినుండి పోలవరం, గొందూరు పోచమ్మ గండి సిరివాక, కొల్లూరు, పేరంటాలపల్లి మీదుగా సాగుతుంది. సీతారామయ్య గారి మనవరాలు, అంజి, గోదావరి, గోపి గోపిక గోదావరి వంటి సినిమాలు పాపికొండల పరిసరాల్లోనే తీశారు.చుట్టూ గోదారమ్మ పరవళ్లు... పచ్చని ప్రకృతి సోయగాలు... కనుచూపు మేర పచ్చటి పర్వత పంక్తులు... గిలిగింతలు పెట్టే చలిగాలులు... కొండల మధ్య మధ్య అందమైన సూర్యో దయం, అంతే అందమైన సూర్యాస్తమయం... రాత్రిళ్లు వెదురు గుడిసెల్లో బస... మధ్యలో క్యాంప్‌ఫైర్... గోదారమ్మ ఒడిలో స్నానం..! ఇవి చాలు పాపికొండల ప్రత్యేకతలు వివరించడానికి! యాంత్రిక జీవనానికి విసిగి వేసారిన జనాలకు చక్కటి ఆహ్లాదాన్ని పంచే పాపికొండల నడుమ పడవ ప్రయాణం అద్భుత జ్ఞాపకాలను మిగుల్చుతోంది. తూర్పుగోదావరి జిల్లా లోని వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరి గ్రామం నుంచి సుమారు మూడు గంటల పాటు గోదావరి నదిలో ప్రయాణం, చుట్టూ చూడచక్కని గిరిజన గ్రామాలు, అందమైన ప్రకృతి నడుమ ఉరుకులు, పరుగుల జీవితానికి ఒక్కపూట మన మనస్సుని పరవశింపజేస్తుందంటే ఆ ఆనందం మరువలేనిదని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. ఎక్కడో మహారాష్ట్రలోని నాసిక్ వద్ద జన్మించి ఎన్నో ఉపనదులను తనలో కలుపుకుని కూనవరం వద్ద గోదావరి, శబరి నదులలో సంగమమై శ్రీరామగిరి గ్రామం నుంచి లాంచీలో ప్రయాణిస్తే పేరంటాలపల్లికి నుంచి పాపికొండలకు చేరుకోవచ్చుముందుగా భోగరాముడు కొలువై ఉన్న శ్రీరామగిరిని కలుపుకొని రహదారి మార్గంలేని ఎన్నో గిరిజన గ్రామాలను అభయారణ్యాలను కలుపుకొని రెండు జిల్లాల సంగమమైన పాపికొండలలతో మిళితమైన పేరంటాలపల్లి గ్రామంలో బాలానంద స్వామి కొలువుతీరిన శ్రీరామకృష్ణ మునివాటంలో శివుడిని దర్శించి పచ్చని ఎత్తయిన కొండలపై నుంచి జాలువారే జలపాతాలను, గుడి వెనుక రాళ్ళుంచి పారే నీటి పరవళ్లు, అక్కడి నుండి ఇసుక తిన్నెలను ప్రయాణికులకై భోజన వసతి. పేరంటాలపల్లి విహాంయాత్ర, రాష్ట్రంలోని రెండవ భద్రాద్రిగా పేరుపొందిన శ్రీరామగిరి పుణ్యక్షేత్రం వద్ద యాత్రికులకు శ్రీసుందర సీతారాముల వారి దర్శనం కలుగుతుంది. ఎతైన కొండలు గుట్టల మధ్య సుమారు 170 మెట్లు ఎక్కిన తర్వాత కనులు పరవశింపజేసే సుమారు 500 సంవత్సరాల క్రితం మాతంగి మహర్షిచే ప్రతిష్ఠింపబడిన శ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయ సుందర విగ్రహాలను భక్తులు దర్శిస్తారు. ఆ దేవతామూర్తులను చూడగానే నిజంగా సీతారామ లక్ష్మణ అంజనేయస్వాములను మనం చూస్తున్నట్లు అనుభూతి కలుగుతుంది. ఎత్తయిన కొండలు నుంచి వచ్చే పిల్లగాలులు, మనస్సును పరవశింపచేస్తాయి. పక్కనే ఎత్తెట్కన రెండు పర్వతాలు వాలి, సుగ్రీవుల గుట్టలు భక్తులకు కనువిందు చేస్తాయి.చుట్టూ ఎత్తయిన కొండలు .. చిక్కని అడవులు... మధ్యలో గోదారమ్మ ఒడిలో మెలికలు తిరుగుతూ జల విహారం చేస్తే... ‘చూసే కనులకు మనసుంటే ... ఎటు చూసిన అందమే... ‘ అన్న పాట గుర్తుకొస్తుంది.పాపి కొండల మధ్య నుంచి లాంచిల్లో ప్రయాణం ఓ అద్భుత అనుభూతి. ఉదయం వెళ్తే సాయంత్రానికి రాజమహేంద్రవరం నగరానికి చేరుకోవచ్చు.వాలి, సుగ్రీవుల కొండల నుండి మరో ఫర్లాంగు దూరంలో చొక్కనపల్లి గోదావరి రేవులో ఝుటా యువు పక్షి పడిపోయిన గుర్తులు కనిపిస్తుంటాయి. అక్కడే శ్రీరాముడు ఝుటాయువుకు పిండ ప్రదానం చేసాడని పురాణాలు వెల్లడిస్తున్నాయి. శ్రీరామగిరి నుంచి బయలుదేరిన లాంచీ రెండు గంటల పాటు గోదావరి తీరాన ఉన్న అమాయక గిరిజనులైన కొండరెడ్ల ప్రజలను పలకరిస్తుంది.మూడు గంటల పాటు లాంచీ ప్రయాణం అనంతరం రాష్ట్రంలోనే ప్రసిద్ధి పొందిన పాపికొండల సోయగాలు కనపడగానే యాత్రికులు తమను తాము మార్చిపోయి మంత్రముగ్ధులవుతారు. పాపికొండల వద్ద గోదావరి ప్రవాహం చాల ఇరుకుగా ఎంతో లోతుగా ఉంటుంది. శివలింగం అలంకారం, ఆలయం చుట్టూ ఫలవృక్షాలు, పూలమొక్కలు, అమాయక కొండరెడ్ల గిరిజనుల అప్యాయత ఆదరణ నవనాగరిక సమాజానికే తలమానికం. ఇక్కడ శ్రీరాముని వాకిటం అనేక ఆశ్రమం ఉంది. ఇందులోనే శివాలయం కూడా ఉంది. 1800 శతాబ్దంలో రాజమహేంద్రవరం నుంచి ఒక మునీశ్వరుడు లాంచీపై బయలు దేరి భద్రాచలం వస్తూ పేరంటాలపల్లి వద్ద రాత్రి కావడంతో అక్కడ బస చేశారు. ఆయన కలలో భగవంతుడు కనిపించి ఇక్కడ ఆలయాన్ని నిర్మించమని ఆదేశించడంతో అందుకు అనుగుణంగా ఆయన ఇక్కడే నివాసం ఉండి ఆ ఆలయాన్ని నిర్మించినట్లు ఈ ప్రాంతవాసులు చెబుతారు. ఈ ప్రాంత గిరిజనులకు విద్యా బుద్ధులు, వైద్య సౌకర్యం కల్పించిన మునిశ్వేరుడిని వారు ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఈ శివాలయంలో కొండలపై నుంచి జలపాతం చుట్టూ పనస, పొక చెక్క వంటి అనేక మొక్కలతో ఆప్రాంతం ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. అక్కడి నుంచి లాం చీలపై మరొక 5 కిలోమీటర్ల దూరం లాంచీపై వెళ్తే పర్యా టకులను పరవశింపజేసే పాపి కొండలు దర్శనమిస్తాయి. భద్రా చలం వద్ద సుమారు రెండు కిలోమీటర్ల వెడల్పు ఉన్న గోదావరి పాపి కొండలు వంపు సొంపులతో చిన్న ఏరులా గోచరిస్తుంది. ఎత్తయిన కొండల మధ్య వంపులు తిరిగి ప్రవహించే గోదావరిని చూపి పర్యాటకులు పరవశించిపోతారు.

**పాపి కొండలకు రైల్వే స్టేషన్ లేదు**

సమీప రైల్వే స్టేషన్ రాజమండ్రి స్టేషన్, ఇది ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన స్టేషన్లలో ఒకటి. దేశం యొక్క వివిధ ప్రాంతాలలో అనేక రైళ్ళు ఉన్నాయి. ఇది విజయవాడ నుండి 150 కిలోమీటర్లు మరియు విశాఖపట్నం నుండి 220 కిలోమీటర్లు.మీరు ఖమ్మం జిల్లా నుండి ప్రయాణిస్తుంటే, మీరు బస్ లేదా బస్సులను కోట చేరుకోవచ్చు. తూర్పు గోదావరి జిల్లా నుండి రాజమండ్రి కి టాక్సీలో చేరవచ్చు. తూర్పు గోదావరి నుండి పాపి కొండల శ్రేణికి 35 కిలోమీటర్ల రహదారి ఉంది.ఎంతో మందికి ఎన్నో తీపి జ్ఞాపకాలు అందించిన పాపికొండల ప్రయాణం కొంత మందికి మర్చి పోలేని చేదు అనుభవాన్ని కూడా మిగిల్చింది.

తాత కాశి విశ్వనాథ్..(సీనియర్ జర్నలిస్ట్)

# సగటు మనిషి తలపై ఉన్న అప్పు అక్షరాల లక్షకు పైమాటే

- నాటి సర్కార్ ఆర్థిక నిర్వహణ తీరుతెన్నుల్లోని లోపాలు అనంతం - వాస్తవాలను దాచి రుణపరిమితికి మించి అప్పులకు అనుమతులు
- భవిష్యత్తు బాగు కోసం వివేచనాత్మక రుణ వ్యూహం ఆవశ్యకత - నిర్దిష్ట ప్రణాళిక లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కరువు

ఉన్నదేదో తిన్నాం, కడుపులో కాళ్లు పెట్టుకుని పడుకున్నాం. ఎక్కడా అప్పు చేయలేదు. కానీ మనమంతా రుణ గ్రస్తులమే. మనందరి నెత్తిన బాకీ ఉంది. ఆశ్చర్యంగా ఉంది కదూ. ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఒక్కరి నెత్తి మీద రూ. లక్షకు పైబడి రుణ భారం ఉంది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచాల ఫలితంగా ఈ పరిస్థితి ఎదురైంది. తలసరి అప్పులనూ లెక్కకడితే 2022-23 ఆర్థిక సంవత్సరం నాటికే అది రూ.1,03,758లుగా కాగ్ తన తాజా నివేదికలో వివరించింది. అవును, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్- కాగ్ అదే చెబుతోంది. పెండింగ్ బిల్లులతో సహా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటే అంతులేని రుణ భారం అణాపైసలతో సహా కనిపిస్తోంది. అడుగడుగునా తప్పులే చేస్తూ అదేమని ప్రశ్నిస్తే అడ్డగోలు వాదనలు చేస్తూ వచ్చిన నాటి పాలకుల పనితీరుతో రుణభారం పెరిగి పోయింది. రాజ్యాంగవిరుద్ధంగా కార్పొరేషన్ల ఏర్పాటు, సంచిత నిధిని ఆ ఖాతాలకు మళ్లించడం, అప్పులు తెచ్చి ఆస్తులు సృష్టించకపోవడం వంటి అంశాలను ఎండగట్టింది. ఇటీవల చివరి ఆడిట్‌ను వెలువరించిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్-కాగ్ పూర్వపు ప్రభుత్వాన్ని తలంటింది.నాటి సర్కార్ ఆర్థిక నిర్వహణ తీరుతెన్నుల్లోని లోపాలు అన్ని ఇన్ని కావు. కేంద్రానికి మొత్తం రుణాల లెక్కలు చెప్పకుండా అపరిమితమైన అప్పులు చేసారు. అవి నిర్దేశిత ప్రమాణాలను మించిపోయాయి. రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా చూపి, ప్రభుత్వ ఖర్చుల్ని కార్పొరేషన్ వ్యయాల్లో రాసేసారు. చట్టానికి లోబడే ఆర్థిక నిర్వహణ చేస్తున్నట్లు చూపేలా వ్యవహారాన్ని నడిపారు. జీఎస్డీపీలో రుణాల వాటా తక్కువగా చూపి ఎఫ్ఆర్బీఎం చట్టానికి లోబడే అప్పులు ఉన్నాయని నమ్మబలికారు. బడ్జెట్‌లో చూపని రుణాల మొత్తాన్ని తక్కువ చేసి చూపుతూ కేంద్రానికి తప్పుడు లెక్కలు చెప్పారు. ఆ రుణాలు నాడు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన మొత్తం కన్నా చాలా ఎక్కువ అన్న విషయాన్ని రికార్డులు తేటతెల్లం చేస్తున్నాయి. నికర రుణపరిమితిని కేంద్రం తేల్చే క్రమంలో ఈ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయలేదు. దీంతో రుణపరిమితికి మించి అప్పులకు అనుమతులు తెచ్చుకుంది. నాటి ఆర్థిక పరిస్థితులకు రాష్ట్ర విభజన కారణమని బొంకుతుండగా, గత ప్రభుత్వ పెద్దల చర్యలకు చెంపపెట్టుగా అదుపు తప్పిన ప్రభుత్వ ఖర్చులు, విధానాలే కారణమని కాగ్ విశ్లేషించింది.రెవెన్యూ లోటు 2021-22తో పోలిస్తే 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 405.2 శాతం పెరిగింది. రెవెన్యూ లోటును రూ.3118 కోట్లు, ద్రవ్యలోటును రూ.2405 కోట్ల మేర తక్కువగా చూపారన్న విషయం సుస్పష్టమైంది. 2022-23లో 341 రోజులూ ప్రభుత్వం అప్పులపైనే ఆధారపడింది. రిజర్వ్ బ్యాంకు వద్ద రోజువారీ కనీసనిల్వ రూ.1.94 కోట్లను కేవలం 24 రోజులు మాత్రమే నిర్వహించగలిగింది. ఆస్తుల సృష్టికి 2018-19లో రూ.19,976 కోట్లు వెచ్చిస్తే 2022-23లో వైఎస్సార్సీపీ సర్కార్ ఖర్చు పెట్టింది కేవలం రూ.7244 కోట్లు. వైఎస్సార్ గృహవసతి పథకం కింద ఇళ్ల స్థలాలకు చేసిన రూ.100 కోట్ల ఖర్చునూ మూలధన వ్యయంగా చూపారు. నిజానికి దానిని రెవెన్యూ వ్యయంగానే పరిగణించాలి. జాతీయ ఆరోగ్య మిషన్-ఎన్హెచ్ఎం కింద వివిధ కార్యక్రమాల కోసం 2017-22 మధ్య రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు రూ.350.93 కోట్లు విడుదల చేయలేదు. దీంతో నాబార్డు, ప్రపంచబ్యాంకులు అందించిన ఆర్థిక సహాయాన్నీ ఉపయోగించుకోలేని దుస్థితి నెలకొంది. జగన్ సర్కార్ రాష్ట్రాభివృద్ధి కార్పొరేషన్, బెవరేజెస్ కార్పొరేషన్లను ఏర్పాటుచేసి తీసుకున్న రుణాలు రాజ్యాంగవిరుద్ధమని కాగ్ కుండబద్దలు కొట్టింది. అవి ఎఫ్ఆర్బీఎం చట్టానికి విరుద్ధమని తేల్చింది. ఇలాంటి పద్ధతుల వల్ల కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వాలు అమలుచేసే పథకాల ఖర్చులపై శాసనసభ అధికార నియంత్రణ కోల్పోతోందని వివరించింది. కార్పొరేషన్ల రుణాలు తమ బాధ్యత కాదని నాటి అధికార పక్షం తప్పించుకునే ప్రయత్నం చేయగా, అది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని కాగ్ పేర్కొంది. రాష్ట్రాభివృద్ధి సంస్థను స్థాపించి రూ.25,000ల కోట్ల రుణాలు సమీకరించేందుకు ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చిందని వాటిని సర్కార్ తన ఆదాయాల నుంచి చెల్లించాలని స్పష్టంచేసింది. బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు జారీచేసి, సమీకరించిన రుణాలకూ రాష్ట్రప్రభుత్వమే హామీ ఇచ్చిందని వివరించింది. ప్రత్యేక మార్జిన్ మనీ కార్పొరేషన్ ఆదాయం కాదని రాష్ట్ర ఆదాయంలో భాగంగానే చూడాలని, దానిని రాష్ట్ర సంచిత నిధికి జమచేయాలని కాగ్ తేల్చిచెప్పింది.రుణ వ్యూహం లేకుంటే గల్లంతే : రాబోయే ఏడేళ్లలో రాష్ట్రం రూ.1,39,567.14 కోట్ల రుణాల్ని తీర్చవలసిన పరిస్థితి ఉంది. ఈ భారాన్ని అధిగమించటం చిన్న విషయం కాదు. ప్రభుత్వం అదనపు రెవెన్యూ వనరులను సమ కూర్చుకోవడంతో పాటు వివేచనాత్మక రుణ వ్యూహాన్ని రూపొందించుకోవలని ఆవశ్యకత ఉంది. ఇందుకు నిర్దిష్ట ప్రణాళిక లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల్లేకుండా పోతాయి. మరోవైపు సీఎఫ్ఎంఎస్ లో కాగ్ చూపిన లోపాలు సైతం సరిదిద్దుకోవాలి. ఆ వ్యవస్థ రూపకల్పనలోనే కొన్ని లోటుపాట్లు ఉండగా, నకిలీ బిల్లుల పరిశీలనకు ఆస్కారం లేకుండా పోయింది. మోసపూరిత లావాదేవీలకు వెసులుబాటు కల్పించేలా ఉన్న సీఎఫ్ఎంఎస్ ను సంస్కరించవలసిన ఆవశ్యకత ఉంది.



రవి కుమార్ బొప్పన
సీనియర్ పాత్రికేయులు

# కన్యాశుల్కం..

కన్యాశుల్కం గురజాడ అప్పారావు రచించిన తెలుగు నాటకం. కన్యాశుల్కం నాటకం రెండు కూర్పులను రాసి ప్రచురించారు. మొదటి కూర్పు 1897 లో ప్రచురించబడింది. ఈ నాటకం మొట్టమొదటి ప్రదర్శన 1892 ఆగస్టు 13న విజయనగరం లో జరిగింది. అంతకు ముందు 5 సంవత్సరాల క్రితం ఈ రచన జరిగిందని తెలుస్తోంది. అయితే 1909లో ప్రచురించిన రెండవ కూర్పే ప్రస్తుతం అత్యంత ప్రాచుర్యం పొంది, ప్రజాదరణ పొందిన కన్యాశుల్కం.కన్యాశుల్కంలో ప్రధానమైన ఇతివృత్తం సంఘ సంస్కరణ. అగ్నిహోత్రావధాన్లు తన రెండవ కుమార్తెను చిన్న పిల్ల అని చూడకుండా 70 ఏళ్ళు నిండుతూన్న ముసలివాడు లుబ్ధావధాన్లకి ఇచ్చి కన్యాశుల్కం కోసం పెళ్ళి చేయబోతాడు.అగ్నిహోత్రావధాన్లు కుమారుడికి ట్యూషన్ చెప్తానంటూ అప్పులు చేస్తూ, గొప్పలు చెప్పుకుంటూన్న గిరీశం అనే మోసకాడు ఆ ఇంట్లో ప్రవేశిస్తాడు. అగ్నిహోత్రావధాన్లు అప్పటికే పెద్ద కూతురు బుచ్చెమ్మకి కన్యాశుల్కం తీసుకుని ముసలివాడికి కట్టబెట్టగా, ఆ పెళ్ళిచేసుకున్న వ్యక్తి పెళ్ళి పూర్తికాకుండానే మరణిస్తాడు. విధవగా ఇంట్లో ఉన్న బుచ్చెమ్మ అందానికి ముగ్ధుడైన గిరీశం ఆమెను మోసగించి వివాహమాడదామని ప్రయత్నిస్తాడు. మరోవైపు గతంలో గిరీశం పోషణలో ఉండే మానవత్వం కలిగిన సాని మనిషి మధురవాణి, లుబ్ధావధాన్లును మోసం చేసి పెళ్ళికి ఒప్పించి డబ్బు తీసుకుందామని ప్రయత్నిస్తున్న రామప్పంతులు వద్దకు చేరారు. కుమార్తెకు ఆ పెళ్ళి చేస్తే, చనిపోతానని అగ్నిహోత్రావధాన్లు భార్య బెదిరించగా, ఆమె అన్నగారు కరటకశాస్త్రి ఆ పెళ్ళి తప్పించేందుకు ప్రయత్నిస్తాడు. తన శిష్యుడికి ఆడవేషం వేసి రామప్పంతులుకు గుంటూరుశాస్త్రులుగా పరిచయం చేసుకుని, అగ్నిహోత్రావధాన్లు కుమార్తెతో లుబ్ధావధాన్లుకు పెళ్ళి తప్పించి ఆడవేషం వేసిన శిష్యునికి ఇచ్చి పెళ్ళిచేసి కన్యాశుల్కం తీసుకునివెళ్ళిపోతాడు. కనిపెట్టినా, కరటకశాస్త్రి చేసే పని మంచిదన్న ఉద్దేశంతో పెళ్ళికి మధురవాణి సాయం లభిస్తుంది. ఆడవేషంలోని శిష్యుడు సాధ్యమైనంత బాధపెట్టి, నగలు, బట్టలు మూటకట్టుకుని వెళ్ళిపోతాడు. ఈలోగా పెళ్ళికి తరలివచ్చిన అగ్నిహోత్రావధాన్లు బంధుకోటిలోంచి బుచ్చెమ్మను తీసుకుని గిరీశం లేచిపోతాడు. అగ్నిహోత్రావధాన్లు ఈ పరిణామాలకు ఆగ్రహం చెంది, రామప్పంతులుతో కలిసి లుబ్ధావధాన్లుపై దావా తెస్తాడు. ఈ కేసులో లుబ్ధావధాన్లు పక్షాన్ని ధర్మాత్మునిగా, సంఘసంస్కర్తగా, వేశ్యా వ్యతిరేకిగా పేరొందిన లాయరు సౌజన్యారావు పంతులు వకాల్తా పుచ్చుకుంటాడు.చివరికి నిజం తేలడంతో పాటుగా, మధురవాణి సౌజన్యారావు పంతులుకి గిరీశం నిజస్వరూపం తెలియజేయడంతో బుచ్చెమ్మను శరణాలయానికి పంపడంతో నాటకం ముగుస్తుందిసర్దేశాయి తిరుమల రావు “కన్యాశుల్క నాటకకళ” అనే విమర్శలో నాటకంలోని పాత్రల్నిరెండు వర్గాలుగా విభజించాడు .మంచి పాత్రలూ, చెడ్డ పాత్రలు. మనిషిలోని మంచి,చెడ్డల మేలుకలయిక మంచితనంగానూ, చెడ్డ,మంచిల కీడుకలయిక చెడ్డతనంగానూ తెలిపారు. మధురవాణి, బుచ్చమ్మ, కరటక శాస్త్రి, సౌజన్యారావు పంతులు పాత్రలు మంచివి. గిరీశం, రామప్పంతులు, అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్లు చెడ్డపాత్రలు. సుబ్బి రంగస్థలంపైకి రాని “నాయిక” వంటిది. సుబ్బిని రంగం మీదకి తీసుకురాకపోవడానికి కారణం ప్రేక్షకుడిలో సెన్టిమెంటాలిటీ పుట్టకుండా చెయ్యడాని కనిపిస్తుంది.కన్నీళ్ళు ,వెక్కిళ్ళూ కనుపించనీయకూడదని నాటకకర్త ఉద్దేశం కావచ్చు. ఇంకా ఇతర పాత్రలున్నాయి. కొందరన్నట్టు అసలు నాటకంలో కనుపించని పాత్ర గురజాడ. ?“సామూహిక పాత్రీకరణ” అంటే, పాత్రశీలానికి ఒక్క పాత్రను గాక, రెండుగాని అంతకంటె ఎక్కువగాని పాత్రలని ప్రతినిధులుగా నిలబెట్టే విధానం కన్యాశుల్కంలో కనుపిస్తుంది.ఇందుకు ఉదాహరణలు అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్ల పాత్రలే. గురజాడ గొప్పదనానికి ఇదొక నిదర్శనం.?ఈ నాటకాని ప్రసిద్ధి తెచ్చిందీ, అందరినీ ఆకర్షించిందీ గిరీశం పాత్ర. ఇది నాయక పాత్ర కాకపోయినా నాటకమంతా పరచుకొంది. నాటకం మొదలు, ముగింపూ ఈ పాత్రతోనే కాబట్టి రచయిత ఈ పాత్రవిషయంలో ఒక ఆద్యంతసమత పాటించాడనవచ్చు. గిరీశంవల్ల రచయిత ఏ ప్రయోజనాన్ని ఆశించాడు? ఇది కేవలం ఒక హాస్య పాత్రా? అనే ప్రశ్నలు తలెత్తుతాయి మనలో. నాటకంలో గిరీశం చాలా పనులు చేసినట్టు కనుపించినా,ఆ పనులవల్ల ఏ ప్రయోజనం, మార్పూ కనుపించదు.?గిరీశం సమాజంలోని దొంగ పెద్ద మనుషులకి ప్రతీక,. మాయమాటల్తో పబ్బం గడుపుకోవడమే గాని, ఇతనికి ఒక సిద్ధాంతం, ఆశయం ఉన్నట్టు కనుపించవు. స్వప్రయోజనం కోసం ఇతరులకి కష్టాల్ని తెచ్చిపెట్టడానికి కూడా వెనుకాడడు. తాను చేసే ప్రతిపనీ అన్యాయమని తెలిసే చేస్తాడు. వేడుకొని, భయపెట్టి, నవ్వించి, ఏడిపించి, ఏడ్చి ఇతరుల్ని తన దారిలోకి తిప్పుకోగల లౌక్యుడు. నాటకంలో జరిగే సంఘటలపై వ్యతిరే కంగా వ్యాఖ్యానించే గిరీశం పాత్ర సాంఘిక, సాంస్కృతిక ప్రయోజనాల్ని ఆశించి గురజాడ సృష్టించి ఉండవచ్చు. ?“డామిట్ ! కథ అడ్డం తిరిగింది” అంటూ నాటక రంగం నుంచి నిష్క్రమించినా సమాజంలో కనుపిస్తూ నేటికీ అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే ఉన్నాడు.?ఈ నాటకంలోని రెండవ ముఖ్య పాత్ర “మధురవాణి”. ఈ పాత్రలో అసాధారణత, పరిణామం, శీఘ్రప్రగతీ కన్పిస్తాయి. మొదట్లో సామాన్య వేశ్యగా కన్పించే మధురవాణి, నాటకం ముగిసేసరికి గొప్ప మనిషిగా కనబడుతుంది. ఇది గురజాడ ఇంద్రజాలం. ?రామప్పంతులు తన బుగ్గ గిల్లినప్పుడు, “మొగవాడికైనా ఆడదానికైనా నీతి ఉండాలి. తాకవద్దంటే చెవిని బెట్టరు గదా” అని మందలించడంలోనే ఆమె మనసు అర్థమవుతుంది.?వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, పట్టుదలను ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ కోల్పోని గుండె నిబ్బరం గలది. విమర్శజ్ఞానం, విశ్లేషణ కలది. ఎదుటి వాళ్ళగురించి ఆలోచిస్తుంది. తృతీయాంకంలో రామప్పంతులు పైన పటారం లోన లొటారం అని పసిగడుతుంది. ఇతర వేశ్యలు ధనం గుం జాలని చూస్తూంటే, మధురవాణి తనని ఉంచుకున్నవాడు బాగు పడాలనీ, అదే తనకు ఎక్కువ గొప్పనీ చెబుతుంది.ఆమె సంస్కారవతి. దురాచారాల్ని సహించదు. కన్యావేషంలో ఉన్నశిష్యుణ్ణి లుబ్ధావధానికి కట్టబెట్టి, సుబ్బి పెళ్ళి తప్పించడంలో ఆమె వ్యూహాశక్తి మనకి తెలుస్తుంది. కరటక శాస్త్రితో “వృత్తి చేత వేశ్యని గనక చెయ్యవలసిన చోట ద్రవ్యాకర్షణ చేస్తాను గాని మధు రవాణికి దయాదాక్షిణ్యాలు సున్న అని తలిచారా?” అనడం ప్రత్యక్షర సత్యం. నాటకం చివర కరటక శాస్త్రిని జైలు నుంచీ,లుబ్ధావధానిని మరణ శిక్ష నుంచీ తప్పిస్తుంది. “ఆహా! ఏమి యోగ్యమైన మనిషి” అని రామప్పంతులు కూడా అనకుండా ఉండలేక పోతాడు. అయితే నాలుగో అంకంలో “నీకు సిగ్గులేదే లంజా!” లాంటి మాటలు ఈ పాత్రచేత అనిపించడం సబబుగా లేదు.?ఆరవ అంకంలో మధురవాణి సంఘం మీద దాడి చేస్తుంది. స్త్రీస్వాతం త్ర్యోద్యమానికి మధురవాణి పాత్ర నాందిగా చెప్పవచ్చు. పొరుగువారికి సాయపడుతూ, ఈ పాపపు లోకంలో కూడా మంచి ఉందని నిరూపించిన త్యాగజీవి మధురవాణి. ఈ పాత్ర ఒక్కొక్క సారి నాటక పరిధిని దాటిపోయి విశ్వరూపాన్ని చూపిస్తుంది.?డబ్బు గడించి దానిపై వ్యామోహం లేకుండా ప్రేమకోసం పరితపించే పాత్ర మధురవాణి. “కాపు మనిషినై పుట్టి మొగుడి పొలంలో వంగ మొక్కలకూ, మిరప మొక్కలకూ దోహదం చేస్తే యావజ్జీవం కాపాడే తన వాళ్లైనా ఉందురేమో” అనుకోవటంలో పాత్రలో పరివర్తన కనుపిస్తుంది. దీన్ని గురజాడ హఠాత్తుగా కాక క్రమంగా వచ్చిన మార్పుగా చిత్రించడంలో తన కళాప్రతిభ, సహజత్వం చూపించారు



# దివ్యాంగుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### దివ్యాంగు రాలి జన్మదిన వేడుకలకు కేక్ కట్ చేసిన కలెక్టర్
### సొంత బిడ్డల్లా వీరిని చూసుకోవాలి: జిల్లా కలెక్టర్



**ధర్మవరం ,నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్య సాయి జిల్లా లోగల ధర్మ వరం నియోజకవర్గ పట్టణ కేంద్రంలో ఉన్న 36 వ వార్డ్ లోని సాయి భారతి సేవాసమితి వికలాంగుల పాఠశాలను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఇదే పాఠశాలలో ని ఒక మానసిక వికలాంగు రాలైన జి. మోక్షిత అను పాప యొక్క పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సొంత బిడ్డల్లా వీరిని చూసుకోవాలని , పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ పాఠశాల సిబ్బ ందికి ఆదేశించారు. అలాగే ఆ 36 వ వార్డు ఇంచార్జి రాయపాటి శివ కు తెలుపుతూ నీవు ఇక్కడ పాఠశాల పిల్లలకు రక్షణ కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ , ఆర్డీవో మహేష్, అసిస్టెంట్ డైరెక్టర్ అలాగే 36 వ వార్డ్ ఇంచార్జ్ రాయల సీమ రాయపాటి శివ డిజేబుల్ వెలిఫేర్ పాఠశాల తనిఖీల్లో పాల్గొన్నారు.

## లారీ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి



**దేవనకొండ ,నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** మోటార్ సైకిల్ ను లారీ వెనుక నుండి ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవనకొండ క్రాస్ రోడ్ లో హెూటల్ నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్న హనీఫ్ కుమారుడు అబ్దుల్ కలాం(18) సోదరి కర్నూలు పట్టణంలోని నన్నూరు టోల్గేట్ సమీపంలోని నారాయణ కాలేజీలో ఇంటర్ చదువుతుంది. ఆధార్ కార్డులో పేరులోని పదాలు తప్పుగా ఉన్నాయని వాటిని సరే చేయాలని కాలేజ్ యాజమాన్యం సూచించడంతో ఆధార్ కార్డు అప్డేట్ చేయించడానికి మోటార్ బైక్ పై అబ్దుల్ కలాం వెళ్తుండగా వెనుక వైపు నుండి వచ్చిన లారీ టిప్పర్ కే.ఏ.497266 డ్రైవర్ ఆ జాగ్రత్తతో అతివే గంతో ఢీకొంది. అపస్మారక స్థితికి చేరుకున్న యువకుడు ఫోనులో కుటు ంబ సభ్యులకి సమాచారం తెలిపారు. తీవ్ర గాయాల గురైన ఆ యువకుడిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. యువకుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో కుటుంబ సభ్యుల రోధన మిన్నంటాయి. చేతికొచ్చిన కుమారుడు మరణిం చడం, ఒక్కకానొక కొడుకు కావడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదఛా యలు అలుముకున్నాయి. కర్నూలు తాలూకా స్టేషన్లో మృతుని తల్లిదండ్రు లు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫైల్డ్ ఇంజనీర్-ఆర్ ఏ సి ఢబ్ల్యు శిక్షణ సదస్సు
### యం.శ్రీలత, సీడీపీవో




**పులివెందుల, నవంబర్29 (ఆంధ్రపత్రిక):** పులివెందుల పట్టణంలోని నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ వారు పులివెందుల లో నాక్ ట్రెనింగ్ సెంటర్ నందు సీడాప్ ఆధ్వర్యం లో కొత్తగా ప్రారంభించబడిన ఫైల్డ్ ఇంజనీర్- ఆర్ ఏ సి ఢబ్ల్యు శిక్షణ కార్యక్రమంలో భాగంగా లింగ ఆధారిత హింస నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.శ్రీలత, సీడీపీవో, పులివెందుల మరియు సూపర్వైజర్, ఐసీడీఎస్, పులివెందుల వారు శిక్షణార్థులకు లింగ ఆధారిత హింస గురించి, సమాజంలో లింగ వివక్ష గురించి, ఇంట్లో మరియు ఆఫీసు నందు లింగ వివక్ష మరియు హింస గురించి తెలియజేశారు. అంతే కాకుండా స్త్రీలను గౌరవించటం మరియు వారిని సమానం గా ఎలా గౌరవించాలి అనే అంశం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో నాక్ లో శిక్షణ పొందుతున్న అన్ని విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యమంలో నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ సెంటర్ ఇన్చార్జి చెన్నకేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ మీడియా కో ఆర్డినేటర్గా ప్రణయ్ రెడ్డి




**హిందూపురం, నవంబర్ 29 ( ఆంధ్రపత్రిక ) :** హిందూపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీడియా కో ఆర్డినేటర్ గా సడ్లపల్లి ప్రణయ్ రెడ్డిను వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి నియమించారు. గత 7 సంవత్సరాలుగా వైసీపీలో మీడియా కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్న ప్రణయ్ రెడ్డికే మరో సారి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేణు రెడ్డిని ప్రణయ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి తనపై ఎంతో నమ్మకంతో మీడియా కో-ఆర్డినేటర్ గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సూగురు ఆంజినేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**హిందూపురం, నవంబర్ 29 ( ఆంధ్రపత్రిక ):** పట్టణంలోని సూగూరు ఆంజినేయ స్వామి దేవాలయ హుండీని లెక్కించారు. ఈ సందర్భంగా రూ. 1,96, 278 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు టీడీపీ ఇంచార్జి హనుమంతు, క్రిష్టప్ప, శ్రీకాంత్, నారాయణప్ప, నారాయణ స్వామి, శేఖర్, సూగురు ప్రజలు పాల్గొన్నారు.

# పేదలందరికీ పక్కా గృహాలు

### - కొత్త ఇళ్లకు దరఖాస్తు చేసుకోండి: డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి



**డోన్, నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** డోన్ నియోజకవర్గం లోని సొంత ఇల్లు లేని నిరుపేదల ందరికీ పక్క గృహాల మంజూరు చేయిస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని డోన్ ప్యాపిలి బేతంచెర్ల స్థలం ఉండి సొంతిల్లు లేనివారు పీఎం ఏవై (అర్బన్)-2.0 కొత్త ఇళ్లకు దరఖాస్తు చేసుకోండి ఎమ్మెల్యే కోట్ల సొంతిల్లు లేనివారికి పీఎంఏవై (అర్బన్)-2.0 కింద కొత్తగా గృహాల మంజూరుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని స్థలాలున్న వారికి పీఎంఏవై (అర్బన్) కింద కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్రం రూ. లక్ష రూపాయలు మొత్తం 2.50 లక్ష రూపాయలు ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లించనుంది. పీఎంఏవై గ్రామీణ్ కింద యూనిట్ ఒక ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ప్రభుత్వం చెల్లించనుందని వివరించారు. లబ్ధిదారులు దరఖాస్తు ఫారంతోపాటు భార్య, భర్త ఇరు వురి ఆధార్ కార్డులను అందజేయాల్సి ఉందని వివరించారు. రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని,డోన్ నియోజకవర్గం లో అర్హతలున్నవారు సచివాలయాల్లో దర ఖాస్తు చేసుకోవాలనీ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. పీఎంఏవై గ్రామీణ్ కింద దరఖాస్తు చేసుకున్న వెంటనే గృహాలు మంజూరు చేస్తామని, పీఎంఏవై అర్బన్ కింద వచ్చే ఏడాది నుంచి పక్క గృహాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. సొంత స్థలం కలిగిన లబ్ధిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కోరారు.

## ఇది ఇంకుడుగుంతేనా...?
# నాసికరకం పైపులైన్ నిర్మాణం



**కలసపాడు నవంబర్29 (ఆంధ్రపత్రిక):** భూగర్భ జలాలను పెంచేందుకు పడిన ప్రతి నీటి బిందువును నేరుగా భూమిలో ఇంకించేందుకు ప్రభుత్వం ఎంతో ఉన్న తాశయంతో ప్రారంభించిన ఇంకుడుగుం తలు అధికారుల స్వార్థం కారణంగా అది అభాసుపాలవుతోంది. కాశినాయన మండలం వంక మర్రి గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రం దగ్గర సుమారు 16వేల రూపాయలతో ఇంకుడుగుంత నిర్మాణానికి ఉపాధి నిధులతో ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారు పర్యవేక్షణలో చేపట్టేందుకు మంజూరు చేశారు. ఈపనులు స్థానికంగా ఉన్న అంగన్వాడీ టీచర్ భర్తకు అప్పగించారు. ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణంకు సంభదించి కొలతలు ఇవ్వడం గాని,నిర్మాణం దగ్గర ఉండి పర్యవేక్షణ చేయ కుండా కార్యాలయానికి పరిమితము అయ్యారు. నాలుగడుగులువెడల్పు,6అడుగులు పొడవు 7 అడుగులు లోతు తీయాల్సి ఉంది. కానీ ఇంజినీరింగ్ అధికా రులు ఏమి చెప్పకపోవడంతో ఆయన కొలతలు తెలియక తనకు తెలిసిన విదంగా ఎక్కువ కొలతలతో తీసినట్లు తెలుస్తోంది. ఈ ఇంకుడుగుంతలో మొద ట పెద్ద పెద్ద రాళ్లతో పూడ్చాలని,ఆపైన కంకర వేయాలి ఆపైన ఇసుక వేసి దానిపైన మట్టి వేసి చుట్టూ చిన్న గోడ కట్టాల్సి ఉంది. కానీ ఇక్కడ త్రవ్విన గుంత చూస్తే సంవత్సరం క్రితం తీసిన పాతగుంతలా ఉంది. వారు మాత్రం చెప్పే ది నెలక్రితం తీసింది అంటున్నారు. పాత గుంత చూపి నిధులు స్వాహాస్ చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పైపులైన్లో నాసికరకం పైపులు:** వంకమర్రి ఎస్సి కాలనీ నిర్మాణం జరిగినప్పుడు రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ నిర్మాణం జరిగింది. మాకు ట్యాంక్ కు పైపు లైన్ వేసి నీటిని అందించాలని ప్రజలు అలర్జీ లు పెట్టిపెట్టగా 10 సంవ త్సరాల తర్వాత పైపులైన మంజూరు అయింది 10సంవత్సరాలుగా ఎలాంటి వాడుకలో లేని ట్యాంక్ కు కనెక్ట్ చేస్తూ పైపులైన్ నిర్మాణం చేస్తున్నారు. కానీ గ్రామానికి శాశ్వతంగా పైపు లైన్ ఉండా లంటే ఐఎస్ఐ మార్కు కలిగిన పైపులు వాడాలని ఎస్టిమేషన్ లో స్పష్టంగా ఉన్నప్పటికీ,ఇక్కడ అలాంటి కాకుండా నాణ్యత అంతంత మాత్రమే ఉన్న లోకల్ పైపులు ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ వెయిస్తున్నారు. కనీసం పైపులైన్ నిర్మా ణం సమయంలో ఎఇ గాని, ఇంజి నీరింగ్ అసిస్టెంట్ గాని అక్కడ ఉండ కుండా అప్పుడప్పుడు బిల్లులను పెట్టేం దుకు కొలతలకు మాత్రమే ఇచ్చిపోతు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించినాణ్యమైన పైపు లైన్ నిర్మాణం చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎఇపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈవిషయమై ఎఇ ని వివరణకోరగా ఇంకుడుగుంత నిర్మాణానికి ఇంకా బిల్లులు ఇవ్వలేదన్నారు. ఎందుకు పని పూర్తి చేయలేదని,అడిగితే మీకు చెప్పి నవారు ఎవరంటూ ఎదురు ప్రశ్న వేశారు. పైపులైన్ నిర్మాణంలో నాసికరకం పైపులు వాడుతున్నారు వాడకూడదు కదా అంటే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

# ముగిసిన ఉచిత వినికిడి పరీక్షల శిబిరం

### ఉచిత వినికిడి పరీక్షల శిబిరానికి విశేష స్పందన: మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు





**ధర్మవరం ,నవంబర్ 29 (అంధ్రపత్రిక ):** ధర్మవరం పట్టణంలోని పోతు కుంట రోడ్డులో ఉన్న నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత వినికిడి పరీక్షల శిబిరమునకు విశేష స్పందన రావడం పట్ల మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో వినికిడి లోపం ఉన్న వారి కోసం ఉచితంగా వినికిడి పరీక్షలు, వినికిడి చికిత్సలు మరియు మిషన్ల కొరకు పరీక్షలు నిర్వహించబడ్డాయి అని తెలిపారు. ఈ శిబిరం సంస్కృతి సేవా సమితి, దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహి ంచబడింది అని వారు తెలిపారు. ఐదవ రోజు కూడా వారు శిబిరాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో వినికిడి సమస్య లేనివారు ఉండరాదన్న తలంపుతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. ఏపీలోని అనంతపురం, ధర్మవరం, కడప, మదనపల్లి, మడకశిర, గుంతకల్, తాడిపత్రి, హిందూపురం లలో ఉండే 9 మంది ఆడియోలజి డాక్టర్లచే వైద్య చికిత్సలను వినికిడి యంత్రము ద్వారా నిర్వహించబడింది అని తెలిపారు. ఈ శిబిరంలో 25వ తేదీ నుండి 29 వరకు నిర్వహించిన వినికిడి పరీక్షలలో 2177 మందిని పరీక్షించగా అందులో 1579 మందికి వినికిడి యంత్రాలను ఒక నెల తర్వాత ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు.

శిబిరానికి వచ్చిన రోగులకు, సహాయకులకు స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థలు, దీన్ దయాల్ శ్రవణ ట్రస్టు, సంస్కృతి ఫౌండేషన్ వందలాది మందికి భోజన సౌకర్యాలు కల్పించారు అని చెప్పారు. అనంతరం సూపర్డెంట్, డాక్టర్ వివేక్, యువర్ ఫౌండేషన్ వారికి,డియోలజిస్ట్, హెడ్ నర్సులకు, స్టాఫ్ నర్స్ లకు, సహాయకులకు తదితరులు అందరికీ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సన్మానించారు.

## రబీలో రైతు సాగు చేసిన ప్రతి పంటను
# ఈ పంట నమోదు చేసుకోవాలి





**ధర్మవరం ,నవంబర్ 29 (అంధ్రపత్రిక ):** బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధి లోని బద్వేలు గోపవరం సిద్ధవటం మరి యు అట్లురు మండలాల్లో ప్రస్తుత రబీసీజన్లో సాగు చేసిన అన్ని రకాల పంటలకు నమోదు చేయడం ముమ్మరంగా సాగుతోంది. వరి,జొన్న, నువ్వులు, మినుముపేరుశనగ, ఉద్యాన పంటలు,ఆకు కూరలు, కూరగాయలు, ఉల్లి,మిరప,పత్తి ఇలా ఏ పంట సాగు చేసిన కూడా సదరు రైతులు తమ పట్టా దార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తో సంబంధిత రైతుసేవా కేంద్రంలో సంప్రదించాలి. ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు,పొందాలంటే ఈ పంట నమోదు,ఈకెవైసీ తప్పని సరి. కావున రైతు సోదరులు రైతుసేవా,కేంద్రంలో సంప్రదించి ఈపంట నమోదు తక్ష ణం చేయించుకోవాలి. బద్వేలు వ్యవసా య డివిజన్ పరిధి లోని బద్వేలు మండలం అర్బన్ రై తు సే వా కేంద్రంలో నీగూడెం గ్రామంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు కుమారి పీ. బిందురాణి ఆధ్వర్యంలో, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ సమక్షంలో రైతు మూరంరెడ్డి రామాం జనేయరెడ్డి వరి పొలం (జిలకర మసూరి -BPT5204) సర్వే నెంబర్:134 లో పంట కోత ప్రయోగం నిర్వ హించడం జరిగింది.

సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు తనిఖీ చేయడం జరిగింది. పంట కోత ప్రయోగం అనేది, వ్యవసాయ ప్రణాళిక శాఖల సంయుక్త కార్యక్రమం. 5×5 మీటర్లలో 9.350 కిలోలు దిగుబడి నమోదు కావడం జరిగింది. ఈ పంట కోత ప్రయోగము దిగుబడి అంచనా, ఉత్పత్తి, ఉత్పాదకత, రాష్ట్ర స్థూల ఆదాయం లెక్కింపు, పంటల బీమా మంజూరు తదితర అంశాల మదింపుకు దోహద పడుతుంది. పంట కోత ప్రయోగా ల నిర్వహణ సకాలంలో శాస్త్రీయంగా నిర్వహించాలి అని సిబ్బందికి సూచించడం జరిగింది. ఇందుకు రైతులు కూడ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సహాయ వ్యవసాయ సంచాల కులు ఎం నాగరాజు తెలిపారు.

## ఆంజినేయ స్వామి ఏకశిలా విగ్రహానికి ఎమ్మెల్యే పీఠం రాయి వితరణ



**హిందూపురం, నవంబర్ 29 ( ఆంధ్రపత్రిక ) :** పట్టణంలోని సూగూరు అభయ ఆంజనేయ స్వామి 43 అడుగుల ఏకశిలా విగ్రహం కొరకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ. 4 లక్షల రూపాయలు విలువగల స్వామి వారి పీఠం రాయి వితరణ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ వైసీ చంద్రశేఖర్, ట్రస్టు సభ్యులు రాయల్ గోపాల్,కిషోర్,శిల్పి అశోక్ గుడియార్, తెలుగుదేశం నాయకులు బేవనహళ్ళి ఆనంద్,19వ వార్డు హనుమంతు, ఆంజనేయులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలు అనేక నష్టాలు



**ఎమ్మిగనూరు, నవంబర్ 29 (ఆంధ్రపత్రిక) :** ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలకు అనేక నష్టాలకు వాటిల్లి రోగాలు బారిన పడే ప్రమాదం ఉందని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న న్యూ ఉషా టిఫిన్ సెంటర్ నందు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి తనిఖీల భాగంగా ప్లాస్టిక్ వాడకంపై దాడులు నిర్వహించి హెూటల్ యజమానికి రూ 10000 లు జరినామ విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లలో కట్టించే వినియోదారులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. అలాగే పట్టణం లోని ట్యాంక్ బండ్ రోడ్ నందు సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. శరత్ చంద్ర పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠంలో కరెంటుపోతే బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కట్




**బ్రహ్మంగారిమఠం,నవంబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** మఠానికిఅధికారి లేక పోవడం తోనే బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సమస్యలు, చిన్న రిపేర్ వచ్చిన రెండు మూడు రోజులు పడుతుంది వినియోగదారులకు అవస్థలు తప్పడం లేదు ఈ మండలంపై బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ జిల్లా అధికారులు, స్పందించి పోవడం, బిఎస్ఎన్ ఎల్విని యోగదారులు బిఎస్ఎన్ఎల్ నెట్ కోసం రీఛార్జ్ చేసుకొని అవస్థ పడుతున్న వినియోగదారులు ప్రైవేట్ నెట్ వర్క్ పై వినియోగదారులు చూపు

## ప్రాజెక్ట్ డైరెక్టర్ కడ వారి ఆధ్వర్యంలో సోడిగానిపల్లి గ్రామపంచాయతీ నందు ప్రజాదర్బార్



**గుడిపల్లి ,నవంబర్ 29 (ఆంధ్రపత్రిక) :** గుడిపల్లి మండల పరిధిలోని ప్రజా దర్బార్ లో భాగంగా ఉదయం 10.00 గంటల నుండి మధ్యా హ్నం2.00 గంటల వరకు సచివాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుండి వినతిలను స్వీకరించి 2.00 తదుపరి గ్రామం నందు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం తగు చర్యలను గైకొనడమైనది. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ .కంచర్ల శ్రీకాంత్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ .పిఎస్ మునిరత్నం డాక్టర్ సురేష్ బాబు కడ పీడి ,ఆర్డీవో మరియు మండల అధ్యక్షులు బాబు నాయుడు ఎక్స్ ఎంపీపీ మునిరాజు ఎక్స్ జెడ్పిటిసి బేటప్ప నాయుడు హేమాంబ గౌడ్ సుబ్బు మరియు మండల స్థాయి అధి కారులు గౌరవ కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది

## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



**గుడిపల్లి ,నవంబర్ 29 (ఆంధ్ర పత్రిక) :** గుడిపల్లి మండలం లోని చెన్నై బెంగళూరు రైల్వే మార్గంలోని గుడిపల్లి రైల్వేటేషన్ గేటు సమీపంలో రైలు కిందపడి మిట్టూరుకు చెందిన మునిరాజు ఆత్మహత్య చేసుకున్నాడు చెన్నై లో బేకరీ నిర్వహిస్తున్న మునిరాజు గురువారం సాయంత్రం గ్రామానికి వచ్చాడు ఏం జరిగిందో తెలియదు కానీ శుక్రవారం గుడుపల్లి రైల్వే గేట్ వద్ద బైక్ ఆపి చెన్నై నుంచి బెంగళూరు వెళ్తున్న వందే భారత్ రైలుకు అడ్డంగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన విదేశీ ప్రతినిధులు



**కుప్పం ,నవంబర్ 29 (ఆంధ్రపత్రిక) :** కుప్పం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను 20 దేశాలకు చెందిన ప్రతి నిధులు పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం రైతులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో విదేశీ ప్రతినిధులకు ప్రకృతి వ్యవసా యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతి నిధులు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాధీనం

## తహసీల్దార్ వెంకటరమణ



**రావికమతం నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** మండలంలో మర్రివలస లో శుక్రవారం సాయంత్రం అక్రమంగా తరలిస్తున్న కలపను రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకొని పోలిస్ స్టేషన్ కు తరలించారు . ఈ గ్రామంలో సర్వేనంబర్ 212లో కొండ పోరంబోకు భూమిలో ఏపుగా పెరిగిన నేరేడు, టేకు, అకేసియా, చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా నరికి తరలిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు వీఆర్వో లక్ష్మి రెవెన్యూ సిబ్బందితో గ్రామ పొలిమేరలో నిఘా వేయగా ట్రాక్టర్లో తరలిస్తున్న కలప ను గుర్తించారు. దీనిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయాలని కొత్తకోట పోలీసులకు తాహిసిల్దార్ బి. వెంకటరమణ ఆదేశాలు జారీ చేశారు. అక్రమ కలపకు సంబంధించి తాసిల్దార్ నుంచి ఆదేశాలు అందడంతో తమ సిబ్బందిని పంపించామని ఎస్సై ఎం శ్రీనివాస్ తెలిపారు .ఫోటో.0062

# పసలదీవి దుర్గమ్మ ఆలయంలో ఘనంగా దీపోత్సవం



**మొగల్తూరు నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా పసలదీవి దా గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం నందు శుక్రవారం పసల దీవి ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ మరియు గ్రామ ప్రజలు సహకా రంతో ఘనంగా అన్నసంతర్పణ నిర్వహించారు. సిరి కనకదుర్గమ్మ అమ్మ వారి ఆలయం నందు మహిళలు సామూహిక కుంకుమ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు కార్తీకమాసం సందర్భ ంగా దీపోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జరిపారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పసలదీవి గ్రామానికి చెందిన మురళీకృష్ణ భజన కోలాటం నిర్వహించగా దుర్గమ్మ భక్తులను పెద్ద ఎత్తున ఆకట్టుకుంది.

# లేసు అల్లికలకు ప్రోత్సాహం

## డైరెక్టర్ ఏ లక్ష్మణరావు




**మొగల్తూరు,నవంబరు29.(ఆంధ్రపత్రిక):**లేసు అల్లికలను ప్రోత్సహించేందుకు మహిళల నైపుణ్యాభివృద్ధికి కేంద్ర హస్తకళల ద్వారా మరింత ప్రోత్సాహకాలను అందిస్తున్నట్టు సౌత్ ఇండియా హ్యాండీ క్రాఫ్ట్స్ రీజినల్ డైరక్టర్ ఏ. లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం కెసి పాలెంలో నిర్వహిస్తున్న గురు శిష్య హస్త శిల్పి ప్రశిక్షన్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి లేస్ అల్లికలల్లో శిక్షణ పొందుతున్న మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. లేసు అల్లికల మహిళా అభివృద్ధికి బౌగోళిక గుర్తింపుకు కృషి చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ అసిస్టెంట్ డైరక్టర్ ఆపర్ల లక్మీ. సీనియర్ కన్సల్టెంట్ ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కార్యాలయంలో "కిషోర్ వికాసం" పై అవగాహన సదస్సు



**మొగల్తూరు ,నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన మొగల్తూరులో ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ జి ఊర్మిల అధ్యక్షతన కిషోర్ వికాసం పై అవగాహన సదస్సు మండల స్థాయిలో నిర్వహించారు. త్వరలో మండల స్థాయిలో ఈ కార్యక్రమాలు నిర్వహణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు ఎన్ పద్మావతి, విజయ్ కుమారి శ్రీదేవి, విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం



**మునగపాక, నవంబర్ 29, (ఆంధ్రపత్రిక):** మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీ నందు పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల తహసిల్దార్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్, టిడిపి వరాహ నర్సింగ్ రావు పాల్గొని ఎస్సీ కాలనీ ప్రజల హక్కులు గురించి తెలిపి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం కొరకు మాట్లాడ్డం జరిగింది. సదరు కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీ నివాసితులు, విఆర్ఓ, వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# కడప ఉక్కు కోసం రాష్ట్ర ఎంపీలు రాజీనా చేసైనా కడప ఉక్కు పరిశ్రమ సాధించాలి

## పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కుపై చర్చించాలి: డివైఎఫ్ఐ



**బద్వేలు, నవంబర్29 (ఆంధ్రపత్రిక):** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో విభజన హామీలలో భాగమైన కడప ఉక్కుపై చర్చ జరిపి అవసరమైతే ఈ రాష్ట్ర ఎంపీలు రాజీనామా చేసిన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ సాధించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని ,వీరణాల.శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక బద్వేలు పట్టణంలోని సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం కడప ఉక్కుపై నిర్లక్ష్యం వహిస్తు న్నది అన్నారు.విభజన హామీలలో భాగమైన కడప ఉక్కుపై ఇన్ని సంవత్స రాలుగా ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు.వెనుకబడిన రాయలసీమ ప్రాంతం లో చదువుకున్న యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక గల్ఫ్ లాంటి దేశాలకు వలసలు పోతున్నారు .మరికొందరు ఇతర రాష్ట్రాలలో పను లకు వెళుతున్నారు అన్నారు.కరువుతో అల్లాడుతున్న రాయలసీమ ప్రాంతంలో ఉపాధి పరిశ్రమలు చాలా అవసరం అన్నారు.అందులో ఉక్కు పరిశ్రమ లాంటి భారీ పరిశ్రమ వస్తే ఎక్కువ సంఖ్యలో యువతకు ఉపాధి లభించే అవకాశం వుంటుంది. కానీ అన్నీ వున్న అల్లుడి నోట్లో శని అన్న చందంద కడప ఉక్కు పరిశ్రమ పరిస్థితి తయారైంది అన్నారు.ముఖ్యమంత్రులు అందరూ రాయలసీమ ప్రాంత వాసులేనని ముఖ్యమంత్రులు మారుతున్న,వాళ్ళు వేసిన శిలాఫలకాలు మారుతున్న కడప ఉక్కు పునాది రాయి ముందుకు కదలడం లేదన్నారు. శిలాఫలకాలు సమాధిరాళ్ళ లెక్క వెక్కిరిస్తున్నాయి అన్నారు. గడిచిన పార్లమెంటు సమావే శాల్లో కేంద్రం కడప ఉక్కుకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోంది అన్నారు.మన రాష్ట్ర,ప్రాంత ఎంపీలు ప్రాంత భవిష్యత్ కోసం,యువతకు ఉపాధి కోసం పార్లమెంటులో గలమె త్తాలి అన్నారు.కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కడప ఉక్కుకు నిధులు సాధించాలని అన్నారు.లేకుంటే ఇక్కడి ప్రాంత యువత,ప్రజలు క్షమించరు అన్నారు ఏదైతే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఆనాడు రాష్ట్రమంతా ఒకే నినాదంతో నినదించి విశాఖ ఉక్కును సాధించారో ఆ స్ఫూర్తితోనే కడప ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంగా,రాష్ట్రమంతా నిలిచి యువత పోరాడి కడప ఉక్కును సాధించుకుందామని పిలుపునిచ్చారు సమావేశంలో బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్ ఎస్ కె.ఆదిల్ నాగేంద్ర ఇంద్ర సురేష్ ఖలీల్ భాష రామకృష్ణ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



**పుట్టపర్తి,నవంబర్,29.(ఆంధ్రపత్రిక):** విద్యుత్ రంగంలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ కి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మీటర్ రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఎస్సీకి వినతి పత్రం సమర్పించారు.శుక్రవారం జిల్లాలోని విద్యుత్ మీటర్ రీడర్స్ గణేష్ సర్కిల్ నుంచి పుట్టపర్తి విద్యుత్ కార్యాలయం వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ఎస్సీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ...అనేక సంవత్సరాలుగా విద్యుత్ మీటర్ రీడర్స్ అనేక ఇబ్బందులు పడుతూ ఇంటింటికి తిరిగి విద్యుత్ బిల్లులు ఇస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గృహాలకు వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని దీనివల్ల రీఛార్జ్ చేసుకునే సౌకర్యం ఉండడం వల్ల వేలాదిమంది మీటర్ రీడర్స్ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 4 నెలలుగా జీతాలు మంజూరు చేయడం లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేధింపులు అధికమ య్యాయని అనేక చోట్ల ఉద్యోగం నుంచి తొలగిస్తామని చెప్పి బెదిరిస్తు న్నారని ఎస్సీ దృష్టికి తీసుకుపోవడం జరిగింది.న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని,జిల్లా విద్యుత్ శాఖ ఎస్సి కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు షాన్వాజ్,జిల్లా కోశాధికారి దస్తగిరి,అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన మీటర్ రీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం విద్యార్థులకు ఒక వరం

## డాక్టర్ అరుణ్ జ్యోతి





**దేవనకొండ ,నవంబర్,29.(ఆంధ్రపత్రిక):** దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు వైద్యాధికారి డాక్టర్ అరుణ జ్యోతి, డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక వరం లాంటిదని అన్ని పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు .విద్యార్థులకు ఉచిత స్క్రీనింగ్, ఎత్తు, బరువు, చాతి కొలత, హిమోగ్లోబిన్, కంటి జబ్బులు, పంటికి సంబంధించిన సమస్యలు, అలాగే పుట్టకు తో వచ్చే 4 డీ లోపాలు, తరచూ వచ్చే రోగాలు, వయసుకు తగ్గ శారీరక, మానసిక పెరుగుదల, అంగవైకల్య లక్షణాలు గుర్తించి అవసరమైన చికిత్సలు చేస్తామన్నారు. అలాగే అవసరమైన వారిని మెరుగైన వైద్యం కొరకు రెఫర్ చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆరోగ్య విస్తరణ అధికారి రంగస్వామి స్కూల్ టీచర్లు ,MLHPs,ANM's మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుమారు 3500 మంది భక్తులకు భారీ అన్నసంతర్పణ





**మధురవాడ, నవంబర్,29 (ఆంధ్రపత్రిక):**జీవీఎంసీ 7వ వార్డు పరిధి స్వతంత్రనగర్ లో కొలువై ఉన్న శ్రీసాయి లింగేశ్వరస్వామి శివాలయంలో ఆ పరమ శివునికి ప్రీతిపాత్రమైన కార్తీకమాస పూజలు ఆలయకమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు,కార్తీకమాస మాసశివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం ఐ.మధుసూదనరావు వినీల రాణి దంపతుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి 108 కేజీలతో ప్రత్యేకంగా తయారు చేయించిన అన్నంతో... అన్నాభిషేకం,జలాభిషేకం అనంతరం సుమారు 3500 మంది భక్తులకు భారీ అన్నసంతర్పణ నిర్వహించారు.మరియు పరదేశమ్మ కోలాటం గ్రూప్ వారిచే కోలాటం ఆకట్టుకుంది. తిరిగి సాయంత్రం 5గంటల ఆకాశ దీపారాధన తధనంతరం రుద్రాభిషేకం,మరియు రుద్రాహోమం ఆలయ పురోహితులు అధికార్ల కాళిదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 5వ వార్డు కార్పొరేటర్ మొల్లిహేమలత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,నమ్మి శ్రీను, నమ్మి రమణ,కోర్రాయి సురేష్, పోతిన అనురాధ,ఆలయ కమిటీ ఉగ్గిన నాగరాజు,పోలిమాటి సునీల్ కుమార్,మొడి శివప్రసాద్, దత్తి హరికృష్ణ,పల్లా ప్రశాంత్, ఇరోతి అప్పారావు,దిబ్బ శ్రీను, చిన్న,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మర్రిపాలెం తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**అచ్యుతాపురం, నవంబర్,29.(ఆంధ్రపత్రిక):** ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలం మర్రిపాలెం గ్రామంలో 6 కోట్లు 90 లక్షలు రూపాయలతో నిర్మించే తారు రోడ్డు నిర్మాణానికి ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, లాలం భవాని భాస్కర్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

మౌలిక వసతి సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు మరియు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ రాయితీపై విత్తనాలు వరి, మినుములు, పెసలు సరఫరా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# బేకరీలలో హెూటల్స్‌లో పరిశుభ్రత పాటించాలి

## - నాణ్యమైన పదార్థాలనే విక్రయించాలి : నల్లమాడ సీఐ నరేంద్ర రెడ్డి



**ఓడిచెరువు, నవంబర్, 29 (ఆంధ్రపత్రిక):** బేకరీలు హెూటల్స్ లో పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన పదార్థాలనే విక్రయదారులకు అందించాలని నల్లమాడ సీఐ నరేంద్ర రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బేకరీలను, హెూటల్ లను సీఐ నరేంద్ర రెడ్డి తనిఖీ చేపట్టారు.బేకరీలలో నాణ్యమైన పదార్థాలను విక్రాయించాలని పరి శుభ్రత పాటించాలని గడువు తేదీ ముగిసిన పదార్థాలను విక్రయించరాదని బేకరీ నిర్వాహకులకు సూచించారు.హెూటల్స్ నిర్వాహకులు కూడా పరిశుభ్రత పాటించాలని హెూటల్ లలో మద్యం సేవించేందుకు అనుమతించవద్దని,చట్ట వ్యతిరేక కార్యకపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెూటల్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలేబాదులో నాటు సారా పట్టివేత

## డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి వెల్లడి



**డోన్ ,నవంబర్ 29, (ఆంధ్రపత్రిక):** డోన్ నియోజక వర్గ ం లోని ప్యాపిలి మండలం అలేబాదు తండా గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 190 లీటర్ల నాటు సారా తో పాటు బెల్లపువూటను ధ్వంసం చేసినట్లు డోన్ ఎక్సైస్ సీఐ వరలక్ష్మి వెల్లడించారు .ప్యాపిలి మండలంలోని ఆలేబాదు తండా శివారు ప్రాంతాల్లో 190 లీటర్ల నాటుసారా 700 మీటర్ల బెల్లం ఊట ధ్వంసం రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో నాటు సారాను విక్రయిస్తున్న ముదావత్ బాలు నాయక్, ముదావత్ తిక్కే నాయక్ అను ఇరువురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో డోన్ ఎక్సైజ్ అధికారులు ఎక్సైజ్ సీఐ బి. వరలక్ష్మి తో పాటు ఎస్సై సోమశేఖర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాలకు విద్యార్థులు సెల్ ఫోన్లు తేవద్దు

## చదువుపై దృష్టి సారించాలి: విద్యార్థులకు ఎస్సై శ్రీనివాస్ సూచన



**రావికమతం, నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** కళా శాల కు వచ్చే విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకు రాకూడదని, చదువుపై దృష్టి సారించాలని కొత్త కోట ఎస్సై ఎం. శ్రీని వాస్ సూచించారు.స్థానిక జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు సెల్ ఫోన్ వినియోగం పై అవగాహన కల్పించారు.ఈసందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు సెల్ పొన్లు తేవడం వలన చదువు పై దృష్టి తగ్గి చెడు అలవాట్లకు గురవుతున్నారన్నారు. ఈదృష్ట్యా ప్రతి విద్యార్థి సెల్ ఫోన్ వాడవద్దన్నారు.ఒక వేల సెల్ ఫోన్ క్లాస్ కి తీసుకువస్తే అధ్యాపకులు కఠిన చర్యలు తీసుకుంటారని ఒకవేళ ఎదురు తిరిగితే అటువంటి వారిని గుర్తించి మాకు సమాచారం అందిస్తే వారి తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు .ప్రిన్సిపాల్ సత్యవతి మాట్లాడుతూ ప్రభుత్వం కళాశాలకు విద్యార్థులు సెల్ ఫోన్ తీసుకురావద్దని ఆదేశాలు జరిచేసిందన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు కు చెప్పిన కొంతమంది తిరుగుబాటు చేస్తున్నారన్నారు. అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులంతా తమకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు కాపీ రైటింగ్ బుక్స్ పంపిణీ



**రావికమతం, నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** మండలంలో చిలకవాని పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైస్ ఎంపీపీ మత్స భవానిప్రసాద్ శుక్రవారం ఇంగ్లీష్ కాపీ రైటింగ్ బుక్స్ పంపిణీ చేసారు. ఆపాఠశాలలో 62 మంది విద్యార్థులు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నారు. వీరు ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో విద్యను అభ్యశించాలనే ఉద్దేశ్యంతో వైస్ ఎంపీపీ తన సొంత డబ్బులతో ఇంగ్లీష్ కాపీ రైటింగ్ బుక్స్ తెప్పించి హెచ్ ఎం శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ బుదిరెడ్ల రాము చేతుల మీదుగా పంపిణీ చేసారు.ప్రతి ఏడాది విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తో పాటు గ్రామ నాయకులు మత్స అర్జున తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు పై విద్యార్థులకు అవగాహన




**రావికమతం, నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):**మండలంలో చిన పాచిల హైస్కూల్ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా వైద్య సేవలు తెలుసుకొనేందుకు శుక్రవారం రావికమతం జి ఎన్ హెచ్ ఆసుపత్రి ని సందర్శించారు.ఈసందర్బంగా ఆసుపత్రిలో ఒపీ కౌంటర్, ల్యాబ్ లో రక్త పరిక్షలుచేసే విధానం,మందులు పంపిణీ, జనరల్ వార్డులో సేవలు గురుంచి వైద్యులు శ్రీను వివరించారు.ఈకార్యక్రమంలోజిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్స్ కిషోర్ కుమార్, రమేష్, ఇంచార్జి హెచ్ ఎం వేపాడ సత్యనారాయణ,ఒకేషనల్ టీచర్స్ భవాని,తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై సరస్వతి అలంకారంలో

# సిరులతల్లి



**తిరుపతి, నవంబర్ 29, (ఆంధ్రపత్రిక)** :తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం రాత్రి హంస వాహనంపై సరస్వతి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.హంసకున్న విలక్షణ ప్రతిభ ఏమిటంటే పాలను, నీటిని వేరు చేయగలగడం. అలాగే యోగిపుంగవులు కూడా జ్ఞానం, అజ్ఞానం తెలిసి మెలగుతారు. అలాంటి మహాయోగి పుంగవుల హృదయాలలో జ్ఞానస్వరూపిణియైన అలమేలుమంగ విహరిస్తూ ఉంటుంది. జ్ఞానార్జనకై సరస్వతీదేవిని ఉపాసించే సాధకులు "హంసవాహన సంయుక్తా విద్యాదానకరీ మమ" అని ఆ తల్లిని ఆరాధిస్తారు. వాహనసేవలో ఈవో జె.శ్యామలరావు, జేఈవోలు వీరబ్రహ్మం, శ్రీమతి గౌతమి, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, చలపతి పాల్గొన్నారు.







## హంసవాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా

# "హంస లక్ష్మీలు"

**తిరుపతి, నవంబర్ 29, (ఆంధ్రపత్రిక) :** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శుక్రవారం రాత్రి హంస వాహన సేవలో 12 కళా బృందాలకు చెందిన 256 మంది కళాకారులు తమ నాట్య ప్రావీణ్యాన్ని ప్రదర్శించి భక్తులను మంత్రముగ్ధులను చేశారు.ఈ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు హంస లక్ష్మీలు, నెమలి నృత్యం, కైల్‌కుట్టి కాళి, జానపద నృత్యం, గరగల్లు, కోలాటాలు వంటి పలు ఆసక్తికరమైన నృత్యాలు భక్తులకు కనువిందు చేశారు.













# లోకేష్ సరికొత్త నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

లోకేష్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మెగా సమావేశానికి ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలను ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ శుక్రవారం లేఖను విడుదల చేశారు. విద్యా వ్యవస్థకు అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుం దన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిగా సమావేశం ఉండనుందన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెం బర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరుగనుందని తెలిపారు. సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నా మన్నారు. వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ... సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజాప్రతినిధులు అందరూ రాజకీ యాలకు అతీతంగా పాల్గొ నాలని కోరారు. ఒకే పాఠశాలలో కాకుండా వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమా వేశం ద్వారా పిల్లల చదువు, పరివర్తన, క్రమశిక్షణను తల్లిదండ్రు లు తెలుసు కోవచ్చి మంత్రి లోకేష్ లేఖలో పేర్కొన్నారు.

# అప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

లేని కేసంటూ కోర్టు దృష్టికి తీసుకెళ్లారాయన. ఈ కేసులకు అసలు విచారణ అర్హత లేదు. ఎవరు పైన అయితే పోస్ట్ పెట్టారో వాళ్లు కంప్లైంట్ చేయలేదు. ఎవరో మూడో వ్యక్తి కంప్లైంట్ చేస్తే కేసు నమోదు చేశారు. ఈ పోస్టులపై ఐటీ సెక్షన్స్ బదులుగా.. పోలీసులు నాన్బెయిలబుల్ సెక్షన్స్ పెట్టారు. ఇది ఆర్గనైజర్ క్రైమ్ అని పోలీసులు చెప్తున్నారు.కానీ, ముమ్మాటికి ఇది అలాంటి నేరమేం కాదు అని పొన్నవోలు వాదించారు.ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. తదుపరి విచారణను వచ్చేనెల 6వ తేదీకి వాయిదా వేసింది. అప్పటిదాకా అప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దన్న ఆదేశాలను పొడిగిస్తున్నట్లు తెలిపింది.ఇక..సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్ రెడ్డి హెబియస్ కార్పస్ పిటిషన్ పై విచారణను వచ్చే నెల మూడో తేదీకి వాయిదా వేసింది కోర్టు. మరోవైపు.. బాపట్ల కోర్టులో వర్రా రవీందర్ రెడ్డిని మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. 'ఏ కేసులో మిమ్మల్ని అరెస్టు చేశారో తెలుసా?" అని రవీందర్ రెడ్డిని మేజిస్ట్రేట్ ప్రశ్నించారు. అయితే..కేసుకు సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్లు తనకు ఇవ్వలేదని రవీందర్రెడ్డి చెప్పారు. దీంతో.. పోలీసులను న్యాయమూర్తి మందలించారు. అలాగే.. వర్రాకు వచ్చే నెల 13వ తేదీదాకా రిమాండ్ విధించారు.

# జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలి

**అమరావతి,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

# తీవ్ర వాయుగుండంగా ఫెంగల్ తుఫాను

(మొదటిపేజీ తరువాయి)

గంటల్లోనే తుపానుగా మారబోతోంది. అనంతరం దీని ప్రభావం ఏపీతో పాటు తమిళనాడుపై ఉండొచ్చని వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీలోని నాలుగు జిల్లాలకు భారీ వర్షాలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇవాళ అర్ధరాత్రికి వాయుగుండం కాస్తా ఫెంగల్ తుపానుగా మారబోతోందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది పుదుచ్చేరి వద్ద రేపు తీరం దాటే అవకాశాలున్నాయి. దీని ప్రభావంతో తమిళనాడులోని పలు ప్రాంతాలతో పాటు ఏపీపైనా ప్రభావం ఉండబోతోంది. ముఖ్యంగా గ్రేటర్ రాయలసీమ పరిధిలోకి వచ్చే నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురవబోతున్నాయి. ఈ మేరకు అధికారులు ఫ్లాష్ ఫ్లడ్స్ రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఏపీలోని ఈ జిల్లాల్లో భారీ-అతి భారీ వర్షాలు" రేపు మధ్యాహ్ననానికి ఫెంగల్ తుపాను పుదుచ్చేరి వద్ద తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. ఇది పూర్తయ్యాక రెండు రోజుల పాటు ఆయా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అం చనా వేస్తున్నారు. దీంతో పరిస్థితిని బట్టి స్కూళ్లకు సెలవుల ప్రకటనతో పాటు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల తరలింపు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణ కోస్తా జిల్లాల్లో పోర్టులకు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో తుపాను ప్రభావం ఎక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నారు.

# తాడిపత్రి-జమ్మలమడుగు ఫ్లైయాష్ వివాదం

(మొదటిపేజీ తరువాయి)

సీఎంతో సమావేశమయ్యారు. జ్వరం వల్ల హాజరుకావడం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి సమాచారం ఇచ్చారు. ఫ్లైయాష్ కాంట్రాక్టులో నేతల మధ్య వివాదం కారణంగా కూటమి ప్రతిష్ట దెబ్బతింటుందని ఇప్పటికే చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

గత వైకాపా ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు, తాడిపత్రి ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, పెద్దారెడ్డిలు సిమెంటు పరిశ్రమలకు సరఫరా చేసేవారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి పురపాలక సంఘం చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గీయులు బూడిద తోలుకోవడం ప్రారంభించారు. ఇటీవల ఆదినారాయణరెడ్డి వర్గీయులు అడ్డు చెప్పడంతో వివాదం ముదిరి పాకాన పడింది. ఆదినారాయణరెడ్డి వర్గీయులు సరఫరా చేసే బూడిదను తాడిపత్రి పరిసరాల్లోని సిమెంటు పరిశ్రమలకు సరఫరా కాకుండా ప్రభాకర్ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు.

# అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

(మొదటిపేజీ తరువాయి)

తెదేపా ప్రభుత్వంలో కేటాయించిన పలు సంస్థలకు సమయం ముగియడంతో మరోసారి గడువు పొడిగించింది. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్కు 5 ఎకరాలు, ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీకి 0.8 ఎకరాలు, బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూటు 15 ఎకరాలు కేటాయించింది. ఎల్అండ్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్కు 5 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి తెలిపారు.బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీకి 10 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. తితిదేకి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు మంత్రివర్గ ఉపసంఘం అంగీకారం తెలిపింది. 131 మందికి గతంలో భూములు ఇచ్చాం, వాటితో పాటు కొత్త వారికి కూడా భూములు ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నామన్నారు. ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామని మంత్రి నారాయణ వివరించారు. వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ డిసెంబరు నెలాఖరుకు 360 కిలో మీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలకు టెండర్లు పూర్తవుతాయన్నారు. వచ్చే జనవరి నుం చి రాజధానిలో పనులు మొదలవుతాయని వెల్లడించారు.

# యూపీలో దారుణం..

(మొదటిపేజీ తరువాయి)

కర్రను చొప్పించి తీవ్రంగా దాడిచేసినట్లు బాధితురాలి కుటుంబం పేర్కొంది. ఈ దారుణ ఘటన చురి? పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.. అయితే ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారని పోలీసులు చెబుతున్నారు. ఆమె కొన్ని తీవ్ర ఆరోపణలు చేసిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చురీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఆమె స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నట్లు మహిళ భర్త తెలిపారు. ఆమె గురువారం ఉదయం 9 గంటల సమయంలో స్కూటర్‌పై ఆసుపత్రికి వెళ్తుండగా కొంతమంది వ్యక్తులు ఆమెను అడ్డగించి పొలాల్లోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె తనకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పిందని.. ఒక వ్యక్తి, అతని మేనల్లుడు.. మరికొందరు ఆమెను కొట్టినట్లు చెప్పిందన్నారు.. నలుగురు వ్యక్తులు ఆమెను పట్టుకొనగా.. ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పిందని తెలిపారు. ఈ ఘటనపై అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (జలాన్) ప్రదీప్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. ఒక మహిళను కొట్టినట్లు సమాచారం అందుకున్న పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లిందన్నారు. మహిళ అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్నారు.. ఆ వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారన్నారు. పోలీసు బృందం ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లిందని.. ఈ క్రమంలో ఆమె కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేసిందన్నారు.. ఈ ఘటనపై తాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. అసలు విషయం త్వరలోనే తెలుస్తుందని చెప్పారు.

# స్మగ్లింగ్ కేంద్రంగా కాకినాడ పోర్టు

(మొదటిపేజీ తరువాయి)

ఫైర్ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ శుక్రవారం కాకినాడ పోర్టులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అలా లేవని ఆగ్రహం అసలు ఈ రవాణా మూలాలపై ఉక్కు పాదం మోపాలని కొంత మంది అధికారుల వలన మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కాకినాడ పోర్టు నుంచి ఇంత పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఈ అక్రమ రవాణాను ఆపాలని ఎంత ప్రయత్నించినా ఆగటం లేదంటే అసలు దోషులకు కఠినమైన శిక్షలు అమలు చేయాలని లేకుంటే ప్రజలకు కూటమి ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని పవన్ కళ్యాణ్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)తో ప్రస్తావించారు. పవన్ సంబందిత శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్ ఇంకా అనేక ప్రభుత్వ శాఖల అధికారులు ఈ అక్రమ రేషన్ బియ్యం అరికట్టాలని ప్రయత్నిస్తుంటే జిల్లా ఎస్పీ రాకపోవడంతో పవన్ అసహనం వ్యక్తం చేశారు. స్టెల్లా ఎల్ నౌక ద్వారా బియ్యం అక్రమంగా విదేశాలకు తరలిపోతుంటే ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలీసులు సమయమనంతో అక్రమ రవాణా అరికట్టాలని లేకుంటే సంబంధిత అధికారులు భాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్ తో పాటు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్లు, తుమ్మల పద్మజ, కదలి ఈశ్వరి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలో క్రమశిక్షణ అవసరం

(మొదటిపేజీ తరువాయి)

అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరి చేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభి వృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

# పార్లమెంట్ సమావేశాల్లో మళ్లీ ఆందోళనలు

న్యూఢిల్లీ, నవంబర్ 29 : భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపే స్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది

# అసంతృప్తిలో షిండే వర్గం?

(మొదటిపేజీ తరువాయి)

మహా యుతి మీటింగ్ రద్దైనట్లు తెలుస్తోంది. రెండ్రోజులపాటు శుభముహూర్తాలు లేకపోవడం సమావేశాన్ని క్యాన్సిల్ చేసినట్లు సమాచారం అందుతోంది. ఆదివారం రాత్రి ఢిల్లీ లేదా ముంబై ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మీటింగ్ రద్దవ్వడంతో షిండే సతారాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. రెండ్రోజులపాటు అక్కడే ఉండి ఆదివారం నాటి మీటింగ్‌కు హాజరవుతారంటూ శివసేన నేతలు చెబుతున్నారు. అయితే షిండే ఇంకా అసంతృప్తితో ఉన్నారని పొలిటికల్ సర్కిల్‌లో రకరకాల చర్చలు వినిపిస్తున్నాయి. షిండే అలిగారని ప్రభుత్వ ఏర్పాటు చర్యలపై ఆయన అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై ఎమ్మెల్యే, శివసేన అధికార ప్రతినిధి సంజయ్ శిర్సత్ కీలక వ్యాఖ్యలు చేశారు. షిండేకు ఉపముఖ్యమంత్రి పదవి తగదని ఇదివరకే ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అది సరికాదంటూ సంజయ్ అనడం చర్చనీయాంశమైంది. ఇక కూటమిలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. కొన్ని మంత్రి పదవుల కేటాయింపు విషయంలో మిత్రపక్షాల మధ్య ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. గతంలో మాదిరి ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నట్లు తెలుస్తోంది. సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా అజిత్ పవార్, షిండేలు పదవులు చేపట్టడం దాదాపు ఖరారు అయినట్లే కనిపిస్తుంది. కేబినెట్‌లో బీజేపీకి 22 బెర్తులు, శివసేనకు 12, ఎన్సీపీకి 9 పోర్ట్‌ఫోలియోలు దక్కే అవకాశం ఉంది. కీలక హెూంశాఖను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే శివసేనకు పట్టణాభివృద్ధి, ప్రజాపనుల శాఖలు.. ఎన్సీపీకి ఆర్థిక శాఖను కేటాయించే ఛాన్స్ ఉంది. డిసెంబరు 2న ప్రమాణ స్వీకారం ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలోని మూడు రాజకీయ పార్టీల నాయకులు.. శివసేనకు చెందిన ఏక్ నాథ్ షిండే, బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ ఢిల్లీ వెళ్లి వచ్చిన మర్నాడే షిండే అన్ని మీటింగ్స్ ను రద్దు చేసుకుని సొంతూరుకు వెళ్లడం గమనార్హం. ఢిల్లీలో వీరు బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లతో చర్చలు జరిపారు. వచ్చే వారం ప్రారంభంలో ప్రమాణ స్వీకారం చేయబోయే కూటమిలోని మూడు పార్టీలకు ఇవ్వాల్సిన కేబినెట్ బెర్త్ లపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఢిల్లీలో అమిత్ షా సమక్షంలో కుదిరిన ఒప్పందం ప్రకారం.. బీజేపీకి ముఖ్యమంత్రి పదవి దక్కనుండగా, మహాయుతి కూటమిలోని శివసేన, ఎన్సీపీ లకు ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కుతాయి. ఈ ప్రతిపాదనకు అమిత్ షా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.ఒక్కో మిత్రపక్షం శివసేన, ఎన్సీపీల నుంచి ఒక్కొక్కరు చొప్పున డెప్యూటీ సీఎంగా ఉంటారని అమిత్ షా ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పదవికి తుది పేరును తర్వాత జరిగే సమావేశంలో నిర్ణయిస్తామని షిండే స్పష్టం చేశారు. "సమావేశం చాలా బాగా జరిగింది. సానుకూలంగా సాగింది. ఇది మొదటి సమావేశం. అమిత్ షా , జేపీ నడ్డాతో చర్చించాం. మరోమారు మహాకూటమి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాం. సమావేశం అనంతరం ఏక్ నాథ్ షిండే విలేకరులకు తెలిపారు.

# జగన్ తీరు మారాలి

(మొదటిపేజీ తరువాయి)

అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన రెండు లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ నిజాన్ని ఒప్పుకోకుండా... తానేదో తక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నానని, అందుకు తనకు బిరుదులు, అవార్డులు కూడా ఇవ్వొచ్చంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. "జగన్‌కి నిజంగానే అవార్డులు, బిరుదులు ఇవ్వొచ్చు. ప్రజా రాజధాని అమరావతిపై హామీని తుంగలో తొక్కినందుకు, హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి నందుకు 'నమ్మక ద్రోహి' అనే అవార్డు కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఆర్థిక నేరగాడిగా జైలు శిక్ష అనుభవించి దేశంలోనే అందరి కన్నా ఎక్కువ కాలం బెయిల్ పైన బయట ఉన్న వ్యక్తిగా ' బెయిల్ పక్షి' అనే బిరుదు ఇవ్వాల్సిందే. పదే పదే అబద్ధాలు చెబుతూ... చెయ్యని, చేయలేని గొప్పలు చెప్పుకునే జగన్‌కి 'పిట్టల దొర' టైటిల్ కరెక్ట్ గా సెట్ అవుతుంది. సొంత చెల్లెళ్లనే రోడ్ల మీదకు ఈడ్చి వారి పరువు తీసే లాగా సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టించి, వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడినందుకు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు ఇవ్వొచ్చు. అంటూ మంత్రి ఎద్దేవా చేశారు.

# ప్రజల్లోకి వెళ్లనున్న వైఎస్ జగన్

(మొదటిపేజీ తరువాయి)

కానున్నారు.. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు. తాను జిల్లాల పర్యట నలకు వచ్చేలోగానే జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ విభాగాలకు సంబంధించిన అధ్యక్షులు, అన్ని కమిటీలు పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఇప్పటికే చెప్పామన్నారు.తన కార్యక్రమం మొదలైన తర్వాత మండలస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమం చేస్తామని.. ఆ తర్వాత బూత్ కమిటీల నుంచి గ్రామ కమిటీల ఏర్పాటు చేసే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రతి ఒక్కరికీ ఒక ఫేస్ బుక్, ఇన్‌స్టా, వాట్సప్ ఉండాలి. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దాన్ని వీడియో తీసి అప్ లోడ్ చేయాలి. యూట్యూబ్‌లో కూడా పోస్ట్ చేయాలని జగన్ స్పష్టం చేశారు. సంవత్సరం పూర్తయ్యే సరికి గ్రామంలో తెలుగుదేశం పార్టీని, చంద్ర బాబును ప్రశ్నిస్తూ ప్రతి ఇంట్లోంచి వాయిస్ రావాలన్నారు. అది మనం చేస్తూ, మన కార్యకర్తలతో చేయించాలని సలహా ఇచ్చారు. సూపర్ సిక్స్ ఏమైంది? ఏమైంది సూపర్ సెవన్? మాకు చెప్పిన మాటలు ఏమయ్యాయి? అన్న దగ్గర నుంచి మొదలైన ప్రశ్నల వర్షం... ఏమైంది మా స్కూల్? ఏమైంది మా హాస్పిటల్? ఏమైంది మా పంటల కొనుగోలు పరిస్థితి? ఏమైంది మా ఆర్బీకే అన్నవరకు ప్రశ్నలు లేవాలని సూచించారు. ఇది జరగాలంటే మండల, మున్సిపాల్టీ వార్డు స్థాయిలో మీరు చాలా కీలకమైన పాత్ర పోషించాలి. మండలస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా మీరంతా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాతో పాటు మీరూ, నేనూ ఇద్దరం కలిసి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం చేయాలి. ఇది మన ఎజెండా. గతంలో మనకు 151 స్థానాలు వచ్చాయి. ఈ సారి తెలుగుదేశం పార్టీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలన్నారు.

# వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ,నవంబర్ 29 :** వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. వాస్తవానికి వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయస్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు సీబీఐ విచారణ మందగించింది. ఓవైపు ఎన్నికల సమయం కావడంతో కొంత గ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లుగా సీబీఐ ఈ కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేసినా.. గత వైసీపీ ప్రభుత్వం ఏదో విధంగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూనే ఉందనే ఆరోపణలు ఉన్నాయి. నిందితులను కాపాడేందుకు జగన్ తీవ్రంగా ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. దర్యాప్తు సక్రమంగా జరగకుండా మాజీ సీఎం జగన్ కుట్రలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఏకంగా సీబీఐ అధికారులపై కేసులు నమోదు చేసిన సందర్భాలు చూశాము. దర్యాప్తు సంస్థల అధికారుల నైతికతను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం గత వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీ అధికారంలో లేదు. జగన్ ప్రజల మద్దతును కోల్పోయారు. ఈ నేపథ్యంలో సీబీఐ వివేకా కేసు దర్యాప్తును వేగవంతం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పెరిగిన చలి తీవ్రత

**హైదరాబాద్,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడు తున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే.

# మసీదు సర్వేకు సుప్రీం బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ఈ మసీదు సర్వేను వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్ పై మూడు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టుని ఆదేశించింది. సంభాల్‌లోని జామా మసీదును 1526లో బాబర్ చక్రవర్తి అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చి నిర్మించారన్న వాదనతో హిందూ సంఘాలు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన స్థానిక కోర్టు.. సర్వేకు ఆదేశించింది. దీంతో సర్వేకు అధికారులు అక్కడికి వెళ్లారు. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ స్థానికులు తీవ్ర నిరసనలు చేపట్టారు. వీరిని అదుపు చేయడానికి పోలీసులు చేసిన ప్రయత్నాల్లో ఐదుగురు చనిపోయారు. ఈ నేపథ్యంలో మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇవాళ ఈ పిటిషన్ పై సుప్రీం ఛీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. మసీదు సర్వే నిర్వహించిన కమిషనర్ తమ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచాలని, తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెరవకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టులో ఈ వ్యవహారం తేలే వరకూ స్థానిక కోర్టు విచారణ ఆపాలని ఆదేశించిన సుప్రీంకోర్టు.. మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్ పై జనవరి మొదటి వారంలో విచారిస్తామని తెలిపింది.

# ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్




## ఏసీ బస్సు సర్వీసులలో టికెట్ చార్జీలు తగ్గింపు

**అమరావతి, నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో రాత్రివేళ్లలో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతుండడంతో, బస్సు ప్రయాణికులపై ఆ ఎఫెక్ట్ చూపుతుంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఇప్పుడు ఏపీ బస్సులు ఎక్కేందుకు జంకుతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సు సర్వీసులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సీట్లు ఫుల్ కాకుండానే అలాగే వెళ్లాల్సివస్తోంది..! ఆర్టీసీపై శీతాకాలం ప్రభావం చూపుతోంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతూ ఉండడంతో బస్సు ప్రయాణాలపై ఆ ప్రభావం చూపుతోంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఏసీ బస్సులను ఎక్కేందుకు హడలిపోతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ సర్వీస్ బస్సుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. సీట్లు పూర్తిగా నిండకుండానే అలాగే వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో ఆర్టీసీ నష్టాలను నివారించాలని, ప్రయాణికులను ఆకర్షించేందుకు నెల రోజుల పాటు ఏసీ బస్సుల్లో ఛార్జీలను 10 నుంచి 20 శాతం తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయాణికులకు లబ్ది చేకూరుతున్న దృష్ట్యా బస్సుల్లో సీట్లు నిండటం సహా ఆదరణ పెరిగేందుకు ఉపకరిస్తుందని అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆర్టీసీ పైనా దీని ప్రభావం పడింది. చలి విపరీతంగా పెరగడంతో పలు రూట్లలో ఆర్టీసీ ఏసీ బస్సులు ఎక్కే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీంతో ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రద్దీ తక్కువగా ఉన్న రూట్లలో పలు ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఏసీ బస్సుల్లో సీట్ల ఖాళీలను బట్టి 10 నుంచి 20 శాతం ఛార్జీ తగ్గించాలని ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. బస్సు ల్లో నిండిన సీట్ల సంఖ్యను బట్టి ఛార్జీలను డిసెంబర్ నెలకు మాత్రమే వర్తించేలా ఛార్జీలు తగ్గించాలని ఆర్టీసీ ఆదేశించింది. ఏ ఏ రూట్లలో ఏ బస్సుల్లో ఛార్జీలు తగ్గించాలనే నిర్ణయాన్ని జిల్లా ఇన్ ఛార్జీగా ఉన్న డీపీటీవోలకు అప్పగించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ ఆయా జిల్లాల డీపీటీవోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు మధ్య నడిచే ఏసీ బస్సుల్లో చార్జీలను తగ్గిస్తూ ఎన్టీఆర్ జిల్లా డీపీటీవో ఎం.యేసుదానం ఆదేశాలు జారీ చేశారు. ఆది, శుక్రవారాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఏసీ బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్లు తెలిపారు. తగ్గించిన చార్జీలు డిసెంబర్ 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ–హైదరాబాద్ మధ్య తిరిగే డాల్ఫిన్ క్రూయిజ్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జ్ 10 శాతం తగ్గించారు. ఆదివారం నాడు హైదరాబాద్‌కు, శుక్రవారం నాడు విజయవాడకు వెళ్లే రూటులో చార్జ్ తగ్గింపు లేదని తెలిపారు.. అదే విధంగా విజయవాడ – బెంగళూరు మధ్య తిరిగే వెన్నెల స్లీపర్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జ్ 20 శాతం తగ్గించారు. విజయవాడ–బెంగళూరు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సుల్లో చార్జ్ రూ. 2,170 రూపాయల నుంచి రూ.1,770 రూపాయలకు తగ్గించారు. విజయవాడ– బెంగళూరు మధ్య అమరావతి ఏసీ బస్సుల్లో చార్జ్ రూ. 1,870 రూపాయలు ఉండగా దాన్ని రూ.1,530 రూపాయలకు తగ్గించారు. ఈ రూట్లో ఆదివారం బెంగళూరు కు, శుక్రవారం విజయవాడ కు వెళ్లే ప్రయాణికులకు చార్జ్ తగ్గింపు లేదని అధికారులు తెలిపారు. విజయవాడ విశాఖపట్నం మధ్య నడిచే అన్ని అమరావతి ఏసీ బస్సుల్లో చార్జీ 10శాతం తగ్గించారు. విజయవాడ –విశాఖ –అమరావతి బస్సుల్లో చార్జ్ రూ.1,070 రూపాయల నుంచి రూ. 970 రూపాయలకు తగ్గించారు. రాను పోను టికెట్లు ఒకేసారి రిజర్వు చేసుకున్న వారికి ఛార్జీలో 10 శాతం రాయితీ వర్తింపజేయనున్నట్లు ఆర్టీసీ తెలిపింది. ప్రయాణికులు సదావకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలాఖరు వరకు ఛార్జీలు తగ్గింపు వర్తింపజేయాలని ఆదేశించారు. బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో తక్కువగా ఉంటే చార్జీపై తగ్గింపు ఇచ్చే గడువును మరికొన్ని రోజులు పెంచే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ అనంతరం బస్సుల్లో రద్దీ పెరిగితే ఛార్జీల తగ్గింపును తీసివేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.



# అమ్మవారి సేవలో మాజీ రాష్ట్రపతి

## కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మని దర్శించుకున్న మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్

విజయవాడ,(ఇంద్రకీలాద్రి), నవంబరు 29(ఆంధ్రపత్రిక): మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ ఈవో కె.ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదార్వచనం చేయగా ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం,చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోతో పాటుగా ఆలయ డిప్యూటీ ఈవో ఎమ్.రత్న రాజు పాల్గొన్నారు.



శుక్రవారం విజయవాడలో మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో జనరల్ బాడీ సమావేశం...



## డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా

# నేరమే



### ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

**అమరావతి, నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ (ఎల్కెట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్)ని ఏపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈగల్ చీఫ్ గా ఆకే రవికృష్ణను నియమించారు. మీడియాతో రవికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమేనని చెప్పారు. డ్రగ్స్, గంజాయి నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు.

నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ఎంత కఠినమైనదో అందరికీ తెలియాలని చెప్పారు. ఈ కేసుల్లో దోషులుగా తేలితే ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయని తెలిపారు. రూ.2 లక్షలకు పైగా జరిమానా విధించే అవకాశముందని చెప్పారు. ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోద్కెతే అతడికి చాలా నష్టం జరుగుతుందని అన్నారు.

# గవర్నర్‌ను కలిసిన సీఎం చంద్రబాబు



**విజయవాడ, నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు.. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులను రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి కుటుంబ సమేతంగా వచ్చిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గౌరవార్థం ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది. గవర్నర్, సీఎం, రామ్‌నాథ్ కోవింద్‌లు దాదాపు గంటపాటు సమావేశమయ్యారు.

## పాశ్చాత్య దేశాలకు ఎగినా

# తెలుగు సంప్రదాయాలను వీడని తెలుగు మహిళలు

### ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.బంధువులు



గుజరాత్ రాష్ట్రంలోని భరూచ్‌లో కార్తీక దీపాలు వెలిగించి పరమేశ్వరుని సేవలో శ్రీధరమల్లె, శుభా ప్రవీణ ఆమె అనుచరులు...



అమెరికా డల్లాస్‌లో అంపేరాయని కనక దుర్గ, చి.జై ధన్విన్.



చి.వచన్ శ్రీ అన్విత్



అమెరికా డల్లాస్‌లో కార్తీక దీపాలు వెలిగించిన అంపేరాయని కనక దుర్గ, చి.జై ధన్విన్,విజయలక్ష్మి...

**హైదరాబాదు,నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** విదేశాలకు వెళ్ళిన వారు కొందరు భారత దేశం సంప్రదాయాలను వీడి ప్రాశ్చాత్య మోజులో పడి తమ ఉనికిని కోల్పోతున్నారు. అయితే అందుకు భిన్నంగా ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయుడు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు కుటుంబ సభ్యులు ఆధ్యాత్మిక సేవలో కొనసాగుతున్నారు. ఆయన కుమార్తె, పెద్ద కుమారుడు తెలుగు రాష్ట్రాలలో వుండటం లేదు. ఉద్యోగ రీత్యా దూర ప్రాంతాలకు వెళ్ళారు. ఎస్.ఎస్.ఆర్. కుమార్తె అంపేరాయన కనక దుర్గ, ఆమె భర్త ఉమా కార్తీక్ అమెరికాలోని డల్లాస్‌లో వుంటున్నారు. అమెరికన్ గవర్నమెంట్ ఆయనకు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇవ్వడం విశేషం. అలాగే ఎస్.ఎస్.ఆర్. పెద్ద కుమారుడు శ్రీధరమల్లె రవి వెంకట నారాయణ గుజరాత్ రాష్ట్రంలో ఫార్మా కంపెనీలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. అమెరికాలో ఉన్న కుమార్తె, గుజరాత్‌లో వున్న ఆయన కుమారుడు తరచూ తెలుగు వారిని సమీకరించి మన సంప్రదాయానికి అనుగుణంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈరోజు అనగా శుక్రవారం కార్తీక మాసం మరియూ "మాస శివరాత్రి" పర్వదినం సందర్భంగా వారు ప్రదోష కాలంలో కార్తీక దీపాలు వెలిగించి మన సంప్రదాయాన్ని చాటుకున్నారు. ఇలా వుండగా కృష్ణా జిల్లా బంటుమిల్లి శ్రీ కనక దుర్గ ఆలయ సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు,జానకీ లక్ష్మి దంపతులు తరచూ కనక దుర్గమ్మ సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. వారు ఇతర ప్రాంతాలకు వెళ్ళిన సమయంలో వారి మనవడు వారసుడు చి.శ్రీధరమల్లె వచన్ శ్రీ అన్విత్ అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. భారతీయ సంస్కతి, సాంప్రదాయాలు మంటగలసి పోతున్న తరుణంలో మన దేశానికి చెందిన వారు విదేశాలకు ఏగినా మనం పుట్టిన గడ్డను మరచి పోకుండా భారతీయ సంస్కతిని ప్రతిబించాల్సిన అవసరం ఎంతైనా ఉంది!

## నేడు అనంతపురం జిల్లాలో

# సీఎం చంద్రబాబు పర్యటన



**అనంతపురం,నవంబర్ 29 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా బొమ్మనహాల్ మండలం నేమకల్లు ఇందిరమ్మ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తారు.శనివారం ఉదయం 11 గంటలకు: తాడేపల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన విజయవాడ విమానాశ్రాయానికి బయలుదేరుతారు.12.45: బెంగళూరు విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.45 గంటల నుంచి 12.50 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకూ విశ్రాంతి తీసుకుంటారు. 1.20 గంటలకు హెలిప్యా డ్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 1.25 గంటల కు నేమకల్లు ఇందిరమ్మ కాలనీకి చేరుకుంటారు. 1.25 గంటల నుంచి 1.55 గంటల వరకూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. 1.55 గంటల నుంచి 2.00 గంటల వరకూ నేమకల్లులోని ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు.

ఆ తరువాత 3.05 గంటల వరకూ స్థానిక ప్రజలతో సమావేశ మవుతారు. మధ్యాహ్నం 3.10 గంటలకు నేమకల్లు హెలి ప్యాడ్‌కు చేరుకొని 3.15 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 3.45 గంటలకు హెలిక్యాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరుతారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి

# స్వాగతం పలికిన ఎమ్మెల్యే బత్తుల





**కోరుకొండ, నవంబరు 29 (ఆంధ్రపత్రిక):** కాకినాడ జిల్లా పర్యటన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ శుక్రవారం జిల్లాకు చేరుకున్నారు. హైదరాబాదు నుండి విమానంలో ఉదయం మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు వై.శ్రీనివాసరావు పలువురు జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పవన్ కళ్యాణ్ రోడ్డు మార్గంలో కాకినాడ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా విమానాశ్రయ ఆవరణలో విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.







శుక్రవారం విజయవాడలో 2 రోజుల అంతర్జాతీయ కాయిన్ ఎక్స్‌పో–2024ను వీక్షిస్తున్న సందర్శకులు...

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్



ఇంటర్నేషనల్ కాయిన్ ఎక్స్‌పో–2024ను వీక్షిస్తున్న ఏపీ పురావస్తు శాఖ మరియు మ్యూజియంల కమిషనర్ జి.వాణీ మోహన్.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com